




# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 250 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 17 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 250 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 17 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలు చూశారు

- అనంతపురం జిల్లాలో రెన్యూ పవర్ భారీ ప్రాజెక్టుకు భూమిపూజ
- రూ.22 వేల కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ నిర్మాణం
- మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏపీని క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, బేతపల్లి గ్రామంలో రెన్యూ పవర్ సంస్థ ఏర్పాటు చేయనున్న రూ.22 వేల కోట్ల విలువైన భారీ హైబ్రిడ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు భూమిపూజ చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతితో పాటు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "రెన్యూ పవర్ ప్రాజెక్టుకు మనం వేస్తున్న పునాదిరాయి, భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి వంటిది. రూ.22 వేల కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకోనున్న ఈ ప్రాజెక్టు కేవలం గ్రిడ్‌లకు శక్తినివ్వడమే కాకుండా, నిరుద్యోగ యువత ఆశయాలకు ఊతమిస్తుంది" అని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ కాదని, అదొక ఉద్యమమని, భవిష్యత్ తరాలకు ఇదొక వారధి అని ఆయన అభివర్ణించారు. "రెన్యూ పవర్ వారి పునరుత్పాదక ఇంధన సముదాయ ప్రారంభోత్సవం... సాహసోపేతమైన నిర్ణయానికి, స్థిరమైన ప్రగతికి చిహ్నం. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.22వేల కోట్ల పెట్టుబడితో చేపట్టే ఈ ప్రాజెక్ట్ రేపటి వెలుగుకు దారి చూపుతుంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు... ఇది ఒక ఉద్యమం. ఈ రోజు మన కలలకు, భవిష్యత్ తరాలకు వారధి లాంటిది. భూమిపై సూర్యకాంతి, స్వచ్ఛమైన, అమూల్యమైన గాలి లభిస్తున్నపుడు భావితరం కోసం మరోగ్రహం కోసం ఎందుకు ఆలోచించాలి? శిలాజ ఇంధనాల నుండి భవిష్యత్ ఇంధనాల వినియోగం కోసం మేం ముందడుగు వేస్తున్నాం. భావితరాల కోసం ఒక ఉన్నత లక్ష్యంతో పని చేస్తున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత వల్లే ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోందని లోకేశ్ కొనియాడారు. "ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలను చూశారు. చంద్రబాబు గారి మార్గదర్శకత్వంలో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (%×జజు%) పాలసీ భారతదేశ హరిత విప్లవానికి బ్లూప్రింట్‌గా మారింది" అని ప్రశంసించారు. కేవలం 8 నెలల వ్యవధిలోనే టాటా పవర్, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్, వేదాంత సెరెంటికా, సెయిల్ ఇండస్ట్రీస్, బ్రూక్‌ఫీల్డ్ వంటి క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించగలిగామని గుర్తుచేశారు.

**ప్రాజెక్టు వివరాలు - ఉపాధి అవకాశాలు**

అనంతపురంలో రెన్యూ సంస్థ నెలకొల్పనున్న ఈ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్‌ను రెండు దశల్లో నిర్మించనున్నారు. తొలిదశలో రూ.7 వేల కోట్ల పెట్టుబడితో 587 మెగావాట్ల సౌర, 250 మెగావాట్ల పవన, 415 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను ఏర్పాటు చేస్తారు. మొత్తం మీద రూ.22 వేల కోట్ల పెట్టుబడితో 1800 మెగావాట్ల సౌర, 1 గిగావాట్

వివరాలు 2లో..

## నకిలీ ఇళ్ల పట్టాల కేసు
# వల్లభనేని వంశీకి 14 రోజుల రిమాండ్

- వల్లభనేని వంశీకి ఈ నెల 29 వరకు రిమాండ్
- నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో నూజివీడు కోర్టు ఉత్తర్వులు
- వంశీ అనుచరుడు మోహన్ రంగారావు కూడా రిమాండ్
- పీటీ వారెంట్‌కు కోర్టు అనుమతి



పెన్ పవర్ డెస్క్:నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన కేసు లో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వంశీ అనుచరుడు మోహన్ రంగారావుకు కూడా నూజివీడు కోర్టు ఇదే విధమైన ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, ఏలూరు జిల్లా పరిధిలోని బాపులపాడు మండలంలో నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారన్న ఆరోపణలపై వల్లభనేని వంశీ, మోహన్ రంగారావులపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి విచారణ చేపట్టిన నూజివీడు న్యాయస్థానం, ఇరువురికీ మే 29వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. అంతేకాకుండా, ఈ కేసులో నిందితులుగా ఉన్న వీరిద్దరిపై ప్రొడక్షన్ ట్రాన్సిట్ (పీటీ) వారెంట్ జారీ చేసేందుకు కూడా కోర్టు అనుమతి మంజూరు చేసినట్లు సమాచారం. తదుపరి దర్యాప్తులో

వివరాలు 2లో..

# ఏపీ లిక్కర్ స్కామ్... సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు




- నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలకు ముందస్తు బెయిల్‌ను నిరాకరణ
- ప్రస్తుతం దర్యాప్తు కీలక దశలో ఉన్నందున బెయిల్ ఇవ్వలేమన్న న్యాయస్థానం
- ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందన్న కోర్టు

పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీంకోర్టు ఈరోజు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో కీలక నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలకు ముందస్తు బెయిల్‌ను నిరాకరించింది. ఈ నేపథ్యంలో, ఈ ఇద్దరు దాఖలు చేసిన

వివరాలు 2లో..

## మళ్లీ పంజా విసురుతున్న కరోనా..
# హాంకాంగ్, సింగపూర్‌లో మళ్లీ విజృంభిస్తున్న కేసులు

- ఆసియాలో మళ్లీ కోవిడ్ అలజడి.. పలు దేశాల్లో పెరుగుతున్న కేసులు
- హాంగ్‌కాంగ్‌లో ఏడాది గరిష్ఠానికి చేరిన కేసులు.. మరణాలు
- సింగపూర్‌లోనూ భారీగా పెరిగిన కేసులు.. ఆసుపత్రి చేరికలు
- ప్రజల్లో రోగనిరోధక శక్తి తగ్గడమే కారణమని ఆరోగ్య నిపుణుల అంచనా
- వేసవిలోనూ వైరస్ వ్యాప్తి చెందుతుండటంతో అప్రమత్తత అవసరం



పెన్ పవర్ డెస్క్:ఆసియాలోని పలు దేశాల్లో కరోనా వైరస్ మరోసారి పంజా విసురుతోంది. ముఖ్యంగా అధిక జనసాంద్రత కలిగిన హాంకాంగ్, సింగపూర్ నగరాల్లో కోవిడ్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని అక్కడి ఆరోగ్య అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ పరిణామం ఆసియా వ్యాప్తంగా ఆందోళనలకు దారితీస్తోంది. హాంగ్‌కాంగ్‌లో ప్రస్తుతం వైరస్ కేసులు 'చాలా ఎక్కువగా'

వివరాలు 2లో..

## కశ్మీర్‌లో భద్రతా బలగాల జాయింట్ ఆపరేషన్:
# 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం

- కాశ్మీర్ లోయలో భద్రతా బలగాల సంయుక్త చర్యలు
- గత 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం
- షోపియాన్, ట్రాల్ ప్రాంతాల్లో రెండు వేర్వేరు ఆపరేషన్లు
- ఉగ్ర కార్యకలాపాల నేపథ్యంలో వ్యూహాలు సమీక్షించామన్న అధికారులు
- కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలిస్తామన్న ఐజీపీ



పెన్ పవర్ డెస్క్:కశ్మీర్ లోయలో భద్రతా బలగాలు ఉగ్రవా దులపై ఉక్కుపాదం మోపాయి. గత 48 గంటల్లో చేపట్టిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో ఆరుగురు ఉగ్రవాదులను మట్టుబె ట్టినట్లు సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు,

వివరాలు 2లో..

# మద్యం స్కాంలో కసిరెడ్డి వాంగ్మూలానికి కోర్టు గ్రీన్ సిగ్నల్...
## కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

- ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి ముందస్తు బెయిల్ సుప్రీంకోర్టులో డిస్మిస్
- ఇద్దరినీ అరెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్న పోలీసులు
- గోవిందప్ప బాలాజీ కస్టడీ పిటిషన్‌పై విచారణ 19కి వాయిదా
- మద్యం కేసులో ఈడీ ఎంట్రీ, కసిరెడ్డి వాంగ్మూలానికి పిటిషన్

వివరాలు 2లో..



## చైనాపై భారత్ ను ఉసిగొల్పాలని పాశ్చాత్యదేశాలు ప్రయత్నిస్తున్నాయి
### రష్యా మంత్రి సంచలన ఆరోపణలు



- చైనా, భారత్ మధ్య వైషమ్యాల సృష్టికి పాశ్చాత్య దేశాలు పాల్పడుతున్నాయన్న లావ్రోవ్
- చైనా వ్యతిరేక ఎజెండాను ప్రోత్సహిస్తున్నాయని వెల్లడి
- ప్రాధాన్యత సంతరించుకున్న లావ్రోవ్ వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:భారత్ మరియు చైనాల మధ్య వైషమ్యాలు సృష్టిం చేం దుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నిస్తున్నాయని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఆరోపిం చారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో

వివరాలు 2లో..

# వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్



పెన్ పవర్ డెస్క్: వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం (మే 16) సిరిసిల్లలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ

వివరాలు 2లో..

## ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం...
# ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్

- మూడు రోజుల సిట్ విచారణ అనంతరం అరెస్టు చేసిన అధికారులు
- ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- ఈ కేసులో ఏ31, ఏ32 నిందితులుగా ఉన్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యా ప్తులో నేడు కీలక పరిణామం చోటుచేసు కుంది. సుదీర్ఘ విచార ణ అనంతరం, నాటి ముఖ్య మంత్రి కార్యదర్శిగా పనిచేసిన ధనుంజయ్‌రెడ్డితో

వివరాలు 2లో..

# బెజవాడలో బీజేపీ తిరంగా ర్యాలీ...
## హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- విజయవాడలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో ర్యాలీ
- దేశభక్తి నినాదాలతో మార్మోగిన విజయవాడ వీధులు
- ఉగ్రవాదంపై పోరాడే సైన్యానికి సెల్యూట్ అన్న చంద్రబాబు
- దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమన్న పవన్ కల్యాణ్

వివరాలు 2లో..



# ఆపరేషన్ సిందూర్ ట్రైలరే, అసలు సినిమా ముందుంది
## పాక్‌కు రాజ్‌నాథ్ స్ట్రాంగ్ వార్నింగ్!

- ఆపరేషన్ సిందూర్ ట్రైలరేనన్న రాజ్‌నాథ్ సింగ్
- సమయం వచ్చినప్పుడు పూర్తి సినిమా చూపిస్తామని వ్యాఖ్య
- ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తే పాక్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిక
- బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్ దిగివచ్చిందన్న రక్షణ మంత్రి
- 23 నిమిషాల్లోనే పాక్‌లో ఉగ్ర మూకలను దెబ్బతీశామని వెల్లడి
- పాక్‌కు IMF నిధులపై రాజ్‌నాథ్ అభ్యంతరం



పెన్ పవర్ డెస్క్:'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగిసిపోలేదని, ప్రపంచం ఇప్పటివరకు చూసింది కేవలం ఒక ట్రైలర్ మాత్రమేనని, సరైన సమయం వచ్చినప్పుడు భారత సాయుధ దళాలు పూర్తి సినిమా చూపిస్తాయని రక్షణ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఆగరు - నిలవరు

వైసీపీ అధినేత జగన్ వరసగా సమావేశాలు పెడుతున్నప్పటికీ నేతలు మాత్రం పార్టీని వీడి వెళ్లిపోవడం ఆగడం లేదు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోతాడిపత్రి మున్సిపాలిటీ తప్ప దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వైసీపీ పరమయ్యాయి. అయితే నాడు అధికారంలో ఉండటంతో పాటు క్యాడర్ కూడా పోటీ పడి పనిచేయడంతో అంతటి విజయం లభించింది. అదే సమయంలో మూడు చోట్ల జరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి పరిస్థితి పూర్తిగా అందరికీ అర్థమయింది. కూటమికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, వైసీపీకి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయన్న అంచనాలు వినిపించాయి.

**గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఫలితాలప్పుడే...**

కానీ జగన్ మాత్రం గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పెద్దగా పట్టించుకోలేదు. వన్ మ్యాన్ షోతో రెండోసారి విజయం సాధించాలని భావించారు. ఎవరు చెప్పినా తలకెక్కించుకోకపోవడంతోనే గత ఎన్నికల్లో పదకొండు స్థానాలకు పరిమితమయ్యారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత నేతలతో పాటు స్థానిక సంస్థల నేతలు కూడా ఒక్కరూ మిగలడ లేదు. ఇప్పటికే చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలూ కూటమి పరమయ్యాయి. ఛైర్మన్లు, మేయర్లు వారంతట వారే స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. కూటమి అభ్యర్థి ఛైర్మన్ గానో, మేయర్ గానో ఎన్నిక కావడానికి అవసరరమైన మార్గాన్ని వారే సుగమం చేస్తున్నారు. కావాల్సినంత బలం ఉన్నప్పటికీ పార్టీ వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది.

**సమావేశాలు ఏర్పాటు చేసినా...**

ఇక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఆపేందుకు వరసగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, అప్పుడు కూడా పదవులు ఇతస్ష్మని భరోసా ఇస్తున్నారు. విశాఖ కార్పొరేటర్లతో సమావేశం అయి క్యాంపులకు తరలించినా చివరకు జగన్ మాటలను పెడచెవిన పెట్టి కార్పొరేటర్లు పార్టీని వీడి వెళుతున్నారు. జగన్ ఎంత నమ్మకంగా వచ్చేది మన ప్రభుత్వమేనని చెబుతున్నప్పటికీ ద్వితీయ శ్రేణి నేతలు విస్మరించడం లేదని అనడానికి ఇదొక నిదర్శనం అని చెప్పాలి. జగన్ సొంత జిల్లాలో కూడా నేతలు ఎవరూ ఉండటం లేదు. కడప మేయర్ ను ప్రభుత్వం తొలిగిస్తే, మేయర్ మున్సిపల్ ఛైర్మన్ మాత్రం తనంతట తానే తప్పుకున్నారు.

**అధికారంలో ఉన్ననాళ్లు...**

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచినా వారు సంతృప్తికరమైన పాలన అందించలేకపోయామని అంటున్నారు. తాము మేయర్ గా ఉన్నా, చైర్మన్లుగా ఉన్నా తమకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని, కనీసం తమ కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు నిధులు కూడా జగన్ ఇవ్వలేకపోయారని, ఎన్నికల్లో తాము డబ్బు ఖర్చు పెట్టి గెలిచి కూడా నిధులు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డామని చాలా మంది అంటున్నారు. ఎక్కువ మంది నేతలు పార్టీని వీడి వెళ్లడానికి ఆర్థికపరమైన ఇబ్బందులే కారణమి అంటున్నారు. అందుకే జగన్ ఎంత బుజ్జగించినా తాము మాత్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## బెజవాడలో బీజేపీ తిరంగా ర్యాలీ...
## హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**పెన్ పవర్ డెస్క్:**విజయవాడ నగరం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో నేడు నగరంలో వేలాది మంది ప్రజలు, విద్యార్థులతో ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఈ భారీ ప్రదర్శన కన్నుల పండువగా సాగింది. బీజేపీ, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలను చేతబూని తమ దేశభక్తిని చాటుకున్నారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు జాతీయ సమైక్యత, సమగ్రత స్ఫూర్తిని ఇనుమడింపజేశాయి.

**మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో చూపించాం: చంద్రబాబు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని అన్నారు. “మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. ఉగ్రవాదులు ఈ దేశం వైపు కన్నెత్తి చూడకుండా గట్టిగా జవాబిచ్చాం. మన సైనిక దళాల పరాక్రమాన్ని దేశ ప్రజలంతా చూశారు. శత్రు భూభాగంలోకి వెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం” అని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన మురళీ నాయక్ వంటి యువకులు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా అంతం చేయాలన్నదే ప్రధాని మోదీ సంకల్పమని, భారత్‌పై దాడి చేస్తే అదే వారికి చివరి రోజవుతుందని చంద్రబాబు హెచ్చరించారు. దేశానికి సరైన సమయంలో మోదీ సరైన నాయకుడిగా నిలిచారని ప్రశంసించారు.

**దేశాన్ని పాలించుకోలేక భారత్ లో కల్లోలం సృష్టిస్తున్నారు: పవన్ కల్యాణ్**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భారత్‌లో జరిగిన ఉగ్రదాడులన్నింటి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని ఆరోపించారు. “వారి దేశాన్ని వారు పాలించుకోలేక, అభివృద్ధి చెందుతున్న భారత్‌లో కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశ విభజన జరిగినప్పటి నుంచి మనపై అనేక దాడులు జరిగాయి. మన అభివృద్ధిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోతోంది” అని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ వంటి వీరులు దేశభక్తికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఇలాంటి కీలక సమయంలో ప్రధాని మోదీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని, దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని, ఇది కొత్త భారతం అని పాకిస్థాన్ గ్రహించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరంగా యాత్రలో పాల్గొన్న ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు.

# వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్

- మొదటి పేజీ తరువాయి

హయాంలో ధరణి చట్టం నలుగురి మధ్యలో నలుగురి కోసం మాత్రమే తయారు చేశారని.. భూ భారతి మాత్రం పేదల చట్టమని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మన భూ భారతి చట్టం మోడల్?గా తీసుకునే విధంగా ఉంటుందన్నారు. ధరణి చట్టంతో అనాడు పేద ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రతి భూ సమస్యను పరిష్కారమే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 283 సర్వేయర్?లు ఉన్నారు. కొత్తగా 6 వేల మంది సర్వేయర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 953 రెవెన్యూ గ్రామాల్లో వీఆర్ఎస్, వీఆర్వోలు ఉండే వారని.. బీఆర్ఎస్ వల్ల వాళ్లంతా రోడ్ల పాలయ్యారని విమర్శించారు.

ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తున్నామని చెప్పారు. అనాడు భూ సమస్య వస్తే కోర్టుకి వెళ్లాల్సి ఉండేదని.. కానీ ఇప్పుడు మన దగ్గరే సమస్య పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 1500 అప్లికేషలు వచ్చాయని.. అవి జూన్ 2 వరకు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయన్నారు. మీ సమస్యలు చెబితే రెవెన్యూ అధికారులు మీ దగ్గరికే వస్తారని.. ఇందిరమ్మ ప్రభుత్వంలో చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారం జరుగుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు జాగ్రత్తగా ఉండాలని.. రైతులను ఇబ్బంది పెట్టవద్దు, మీరు కూడా రైతు బిడ్డలేనని అన్నారు. ఏ అధికారి అయినా రైతులను ఇబ్బంది పెడితే వారిపై చర్యలు తీసుకునే విధంగా చట్టం ఉందని గుర్తు చేశారు.

## చైనాపై భారత్ ను ఉసిగొల్పాలని పాశ్చాత్యదేశాలు ప్రయత్నిస్తున్నాయి

- మొదటి పేజీ తరువాయి

చైనా వ్యతిరేక ఎజెండాను ప్రోత్సహించడం ద్వారా ఈ రెండు ఆసియా పొరుగు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెంచేందుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. చైనాకు వ్యతిరేకంగా భారత్ ను ఎగదోయడమే వాటి అజెండా అని మండిపడ్డారు.

ఆసియాన్ ప్రాంతీయ వ్యవహారాల్లో ఏకాభిప్రాయాన్ని దెబ్బతీసి, విభజన గ్రూపులను ప్రోత్సహించడం ద్వారా ఆసియాన్ పాత్రను తగ్గించేందుకు పాశ్చాత్య శక్తులు ప్రయత్నిస్తున్నాయని లావ్రోవ్ హెచ్చరించారు. ఆసియాన్‌లో ఉమ్మడి మైదానం మరియు ఏకాభిప్రాయం కోసం అన్వేషణను పక్కనపెట్టి, కొన్ని ఆసియాన్ దేశాలను ప్రత్యేకమైన, ఘర్షణాత్మక ఫార్మాట్‌లలోకి ప్రలోభపెడుతున్నారని ఆయన విమర్శించారు. లావ్రోవ్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో పెరిగిన ఉద్రిక్తతలను, ముఖ్యంగా పాశ్చాత్య దేశాలు మరియు రష్యా, చైనా మధ్య సంబంధాలలో నెలకొన్న పరిస్థితులను ప్రతిబింబిస్తున్నాయి. ఆసియాన్ దేశాలు మరియు భారత్, చైనా వంటి దేశాలు ఈ ఆరోపణలకు ఎలా స్పందిస్తాయో చూడాల్సి ఉంది.

# మళ్లీ పంజా విసురుతున్న కరోనా.. హాంకాంగ్, సింగపూర్‌లో మళ్లీ విజృంభిస్తున్న కేసులు

- మొదటి పేజీ తరువాయి

ఉన్నాయని నగర ఆరోగ్య పరిరక్షణ కేంద్రంలోని అంటువ్యాధుల విభాగం అధిపతి అల్బర్ట్ స్థానిక మీడియాకు తెలిపారు. ఇటీవల కాలంలో హాంగ్‌కాంగ్‌లో శ్వాసకోశ నమూనాల్లో కోవిడ్ పాజిటివ్‌గా తేలుతున్న వారి శాతం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే అత్యధిక స్థాయికి చేరింది. మే 3తో ముగిసిన వారంలో తీవ్రమైన కేసులు, మరణాలు కూడా దాదాపు ఏడాది గరిష్ఠ స్థాయికి చేరి 31గా నమోదయ్యాయని సెంటర్ ఫర్ హెల్త్ ప్రొటెక్షన్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత రెండేళ్లలో చూసినంత తీవ్రస్థాయిలో ప్రస్తుత వ్యాప్తి లేనప్పటికీ, మురుగునీటిలో పెరుగుతున్న వైరల్ లోడ్, కోవిడ్ సంబంధిత వైద్య సంప్రదింపులు, ఆసుపత్రులలో చేరికలు వంటివి 70 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరంలో వైరస్ చురుకుగా వ్యాపిస్తోందని సూచిస్తున్నాయి.

**సింగపూర్‌లో 14వేలకు పైగా కేసులు**

ఆసియా ఆర్థిక కేంద్రంగా పేరొందిన సింగపూర్ కూడా కోవిడ్ విషయంలో అప్రమత్తమైంది. నగర ఆరోగ్య మంత్రిత్వ శాఖ దాదాపు ఏడాది తర్వాత ఈ నెలలో తొలిసారిగా ఇన్ఫెక్షన్ల సంఖ్యపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. మే 3తో ముగిసిన వారంలో అంతకుముందు ఏడు రోజులతో పోలిస్తే కేసుల సంఖ్య 28 శాతం పెరిగి 14,200కు చేరింది. రోజువారీ ఆసుపత్రి చేరికలు కూడా సుమారు 30 శాతం పెరిగాయి. సాధారణంగా కేసుల సంఖ్య గణనీయంగా పెరిగినప్పుడు మాత్రమే సింగపూర్ ఆరోగ్య శాఖ వివరాలను వెల్లడిస్తుంది. ప్రజల్లో రోగనిరోధక శక్తి తగ్గడం వంటి కారణాల వల్ల కేసులు పెరుగుతున్నప్పటికీ ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వేరియంట్లు మహమ్మారి సమయంలో ఉన్నంత వేగంగా వ్యాపించేవి లేదా మరింత తీవ్రమైనవి అనడానికి ఆధారాలు లేవని సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.

గత కొన్ని నెలలుగా ఆసియా వ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతుండటంతో ఈ రెండు ప్రధాన నగరాల్లో తాజా ఉద్ధృతి ఆందోళన కలిగిస్తోంది. టీకాలు క్రమం తప్పకుండా తీసుకోవాలని, ముఖ్యంగా అధిక ప్రమాదం ఉన్నవారు బూస్టర్ డోసులు వేసుకోవాలని ఆరోగ్య అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. చలికాలంలో ఎక్కువగా క్రియాశీలంగా ఉండే ఇతర శ్వాసకోశ వ్యాధుల మాదిరిగా కాకుండా, ఉత్తరార్ధగోళంలో వేసవి కాలం ప్రవేశిస్తున్న తరుణంలో కోవిడ్ మళ్లీ విజృంభించడం, అధిక ఉష్ణోగ్రతలలో కూడా వైరస్ పెద్ద సంఖ్యలో ప్రజలను అనారోగ్యానికి గురిచేయగలదని స్పష్టం చేస్తోంది.

**కరోనా బారిన గాయకుడు**

ఇదిలా ఉండగా, హాంగ్‌కాంగ్ గాయకుడు ఈసన్ చాన్ కూడా కోవిడ్ బారిన పడ్డారు. దీంతో ఈ వారం చివర్లో తైవాన్‌లోని కాయోషియంగ్‌లో

జరగాల్సిన తన కచేరీలను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని కచేరీ నిర్వాహకులు చైనా సోషల్ మీడియా వేదిక వీబోలో గురువారం తెలిపారు. చైనాలో కూడా గత ఏడాది వేసవిలో నమోదైన గరిష్ఠ స్థాయికి కోవిడ్ కేసులు చేరే అవకాశం ఉందని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ గణాంకాలు సూచిస్తున్నాయి. మే 4తో ముగిసిన ఐదు వారాల్లో దేశవ్యాప్తంగా ఆసుపత్రులలో రోగ నిర్ధారణ కోసం వచ్చిన రోగులలో కోవిడ్ టెస్ట్ పాజిటివిటీ రేటు రెట్టింపు కంటే ఎక్కువైంది. థాయ్‌లాండ్‌లో ఈ ఏడాది రెండు క్లస్టర్ వ్యాప్తి ఘటనలు నమోదయ్యాయని, ఏప్రిల్‌లో జరిగిన వార్షిక సాంగ్‌క్రాన్ పండుగ తర్వాత కేసులు పెరిగాయని ఆ దేశ వ్యాధి నియంత్రణ విభాగం నివేదించింది.

## మద్యం స్కాంలో కసిరెడ్డి వాంగ్మూలానికి కోర్టు గ్రీన్ సిగ్నల్...

# కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు వేగంగా చోటుచేసుకుం టున్నాయి. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వారి ముందస్తు బెయిల్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో, వారి అరెస్టుకు మార్గం సుగమమైంది. మరోవైపు, ఇదే కేసులో మరో కీలక వ్యక్తిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు ఏసీబీ కోర్టు పచ్చజెండా ఊపింది. మద్యం కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. ఈ దశలో జోక్యం చేసుకుంటే దర్యాప్తునకు ఆటంకం కలిగే అవకాశం ఉందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడినట్లు సమాచారం. దీంతో, సుప్రీంకోర్టు ఉత్తర్వులు అందిన వెంటనే వీరిద్దరినీ అరెస్టు చేసేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వీరిని సిట్ అధికారులు గత మూడు రోజులుగా విడివిడిగానూ, కలిపి కూడా విచారిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ఇద్దరు వ్యక్తులు ముఖ్యమంత్రి కార్యాలయంలో చక్రం తిప్పారనే ఆరోపణలున్న నేపథ్యంలో, వీరి అరెస్టు రాష్ట్ర రాజకీయాల్లో మరింత చర్చనీయాంశంగా మారింది. ఇదే కేసులో మరొక కీలక పరిణామంగా, రాజ్ కసిరెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేయడానికి ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని రాజ్ కసిరెడ్డిని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయి. దర్యాప్తులో భాగంగా అనేక మంది పాత్ర వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ఈ కేసులో ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగంలోకి దిగింది. రాజ్ కసిరెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకునేందుకు

అనుమతి కోరుతూ ఈడీ అధికారులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై కూడా ఈ నెల 19న విచారణ జరగనుంది. ఇక, మద్యం కుంభకోణం కేసులో ఏ3 నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీ కస్టడీ పిటిషన్‌పైనా ఏసీబీ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, ఈ పిటిషన్‌పై విచారణను కూడా ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. మూడు రోజుల క్రితం అరెస్ట్ అయి రిమాండ్‌లో ఉన్న బాలాజీ నుంచి మరింత కీలక సమాచారం రాబట్టేందుకు అధికారులు కస్టడీ కోరుతున్నారు. దాదాపు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని అధికారులు కోర్టును అభ్యర్థించినట్లు సమాచారం.

కాగా, ఈ నెల 19న జరగబోయే విచారణలు ఈ కేసు గమనంలో మరింత కీలకం కానున్నాయి.

# ఆపరేషన్ సిందూర్ ట్రైలరే, అసలు సినిమా ముందుంది

- మొదటి పేజీ తరువాయి

మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్న తీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లోని భుజ్‌లో ఉన్న భారత వైమానిక దళ (IAF) స్థావరంలో శుక్రవారం ఎయిర్ వారియర్స్, భద్రతా దళాలను ఉద్దేశించి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. “ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. అందరూ ఇప్పటిదాకా చూసింది ఒక ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినప్పుడు భారత సాయుధ దళాలు పూర్తి చిత్రాన్ని ప్రదర్శిస్తాయి” అని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో కలిసి వైమానిక స్థావరాన్ని సందర్శించిన రక్షణ మంత్రి, ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా నిర్వహించినందుకు దళాలను అభినందించారు. తమ గడ్డపై ఉగ్రవాద ఫ్యాక్టరీలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మోస్ క్షిపణి శక్తిని పాకిస్థాన్ గుర్తించక తప్పలేదని అన్నారు. “పదేపదే నేరాలు చేసేవారిని ఎలాగైతే నిఘాలో ఉంచుతారో, అలాగే పాకిస్థాన్‌ను కూడా మేము ప్రొబేషన్‌లో ఉంచాం. కాల్పుల విరమణ అంటే చర్యలు పూర్తిగా ఆగిపోయినట్టు కాదు. ఒకవేళ పాకిస్థాన్ తన పద్ధతులు మార్చుకోకుండా మళ్లీ దుస్సాహసాలకు పాల్పడితే, మన దళాలు గట్టి గుణపాఠం చెబుతాయి... మళ్లీ చెబుతున్నా!” అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. “మన దేశంలో ‘పగటిపూట చుక్కలు చూపించడం’ అనే ఒక సామెత ఉంది. మేడ్ ఇన్ ఇండియా బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు ‘రాత్రి చీకటిలో పగటి వెలుగు’ చూపించింది” అంటూ రాజ్‌నాథ్ సింగ్ గర్జించగా, దళాలు హర్షధ్వానాలతో మద్దతు తెలిపాయి. “పాకిస్థాన్‌లో పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని అణచివేయడానికి భారత వైమానిక దళానికి కేవలం 23 నిమిషాలు సరిపోయాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో మీరు చేసిన పని మా అందరికీ గర్వకారణం” అని ఆయన సైనికులను ఉద్దేశించి అన్నారు. దేశాన్ని భయభ్రాంతులకు గురిచేసే వారిని క్షమించే ధోరణికి బదులు, కఠినంగా శిక్షించే చర్యలకు ప్రాధాన్యతనిచ్చే భారతదేశ నూతన భద్రతా సిద్ధాంతాన్ని పునరుద్ఘాటిస్తూ, ప్రపంచంలో ఎక్కడైనా ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించి, దానికి బాధ్యులైన వారిని శిక్షిస్తామని ఆయన ప్రతినబూనారు. “ఆపరేషన్ ‘సిందూర్’ అంటే, అది కేవలం అలంకరణకు చిహ్నం కాదని, మీ పరాక్రమానికి, దృఢ సంకల్పానికి నిదర్శనమని మీరు ప్రపంచానికి చాటిచెప్పారు” అని సైనికులతో అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (%×వీఖీ%) ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కార్యక్రమంలో భాగంగా పాకిస్థాన్‌కు నిధులు సమకూర్చడాన్ని కూడా రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. “అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి అందుకున్న నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసమే ఖర్చు చేస్తుంది” అని ఆయన ఆరోపించారు. బెయిలౌట్ ప్యాకేజీపైనే ఎక్కువగా ఆధారపడుతున్న పాకిస్థాన్‌కు %×వీఖీ% ఇటీవల 1.023 బిలియన్ డాలర్ల రెండో విడత నిధులను విడుదల చేసిన విషయం గమనార్హం.

# ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం... ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

పాటు, అప్పటి సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజుల పాటు వీరిని విచారించిన సిట్ అధికారులు, మద్యం కుంభకోణంలో వీరి ప్రమేయంపై స్పష్టత వచ్చిన తర్వాత ఈ సాయంత్రం అరెస్టు చేసినట్లు వెల్లడించారు. దాదాపు తొమ్మిది గంటల పాటు వీరిద్దరినీ సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కేసులో ధనుంజయ్‌రెడ్డి ఏ31 నిందితుడిగా, కృష్ణమోహన్‌రెడ్డి ఏ32 నిందితుడిగా ఉన్నారు. కాగా, ఇదే కేసులో వీరికి ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. పిటిషనర్లకు వ్యతిరేకంగా తగిన ఆధారాలు ఉన్నాయని, దర్యాప్తు కీలక దశలో ఉన్నందున ఈ సమయంలో ముందస్తు బెయిల్ ఇవ్వలేమని జస్టిస్ పార్థీవాలా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే అది దర్యాప్తు అధికారి విచారణకు ఆటంకం కలిగించినట్లు అవుతుందని అభిప్రాయపడింది. అంతకుముందు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా వీరి ముందస్తు బెయిల్ అభ్యర్థనను తిరస్కరించగా, ఆ తీర్పును సవాల్ చేస్తూ వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, రెగ్యులర్ బెయిల్ కోసం నిబంధనలు, మెరిట్స్ ఆధారంగా హైకోర్టు లేదా ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ కేసులో, నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డితో పాటు భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను కూడా సిట్ ఇటీవల నిందితుల జాబితాలో చేర్చింది. ఈ కేసులో ఏ33 నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీని సిట్ అధికారులు మంగళవారమే అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

గతంలో ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే విజయవాడలోని సిట్ కార్యాలయంలో గత మూడు రోజులుగా వీరి విచారణ కొనసాగింది. తాజాగా సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో వీరి అరెస్టుకు మార్గం సుగమమైంది.

## ఏపీ లిక్కర్ స్కామ్... సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు

- మొదటి పేజీ తరువాయి

పిటిషన్లను కొట్టివేసింది. ప్రస్తుతం దర్యాప్తు కీలక దశలో ఉన్నందున బెయిల్ ఇవ్వడం కుదరదని న్యాయస్థానం తేల్చి చెప్పింది.

ఇక, వీరికి గతంలో ఏపీ హైకోర్టు కూడా ముందస్తు బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. దాంతో హైకోర్టు తీర్పును ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై శుక్రవారం జస్టిస్ జేబీ పార్దీవాలా ధర్మాసనం విచారించింది. ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందని న్యాయస్థానం పేర్కొంది. అందుకే బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది.

## నకిలీ ఇళ్ల పట్టాల కేసు
## వల్లభనేని వంశీకి 14 రోజుల రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

పలు కేసుల్లో వల్లభనేని వంశీకి బెయిల్ వచ్చినప్పటికీ, మరికొన్ని కేసుల్లో రిమాండ్ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, ఆయన ఇప్పట్లో విడుదలయ్యే అవకాశాలు తక్కువే.

## కశ్మీర్‌లో భద్రతా బలగాల జాయింట్ ఆపరేషన్: 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం

- మొదటి పేజీ తరువాయి

సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారులు శుక్రవారం శ్రీనగర్‌లో జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో కశ్మీర్ ఐజీపీ వీకే బిర్ది కుమార్, విక్టర్ ఫోర్స్ జీఓసీ మేజర్ జనరల్ ధనంజయ జోషి, సీఆర్పీఎఫ్ ఐజీ మితేష్ జైన్ పాల్గొన్నారు. ఐజీపీ వీకే బిర్ది కుమార్ మాట్లాడుతూ, “కాశ్మీర్ లోయలో పెరిగిన ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో అన్ని భద్రతా దళాలు తమ వ్యూహాలను సమీక్షించుకున్నాయి. ఈ సమీక్ష అనంతరం ఆపరేషన్లపై మరింత దృష్టి సారించాం. ఈ సమన్వయం, పెరిగిన ఏకాగ్రతతో గత 48 గంటల్లో రెండు విజయవంతమైన ఆపరేషన్లు నిర్వహించాం. షోపియాన్‌లోని కెలార్, ట్రాల్ ప్రాంతాల్లో జరిగిన ఈ ఆపరేషన్లలో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. కాశ్మీర్ లోయలో ఉగ్రవాద పర్యావరణ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి మేము కట్టుబడి ఉన్నాం” అని తెలిపారు. విక్టర్ ఫోర్స్ జీఓసీ మేజర్ జనరల్ ధనంజయ జోషి కెలార్, ట్రాల్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ల గురించి వివరిస్తూ, ఈ రెండు ఆపరేషన్ల సమయంలో భద్రతా దళాలు ఎదుర్కొన్న సవాళ్లను ప్రస్తావించారు. “మే 12న కెలార్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఉగ్రవాద బృందం సంచరిస్తున్నట్లు మాకు సమాచారం అందింది. మే 13 ఉదయం, కొంత కదలికను గుర్తించిన మా బృందాలు ఉగ్రవాదులను హెచ్చరించగా, వారు కాల్పులతో ప్రతిస్పందించారు. మా దళాలు వారిని మట్టుబెట్టాయి” అని ఆయన వివరించారు. “ట్రాల్ ప్రాంతంలోని ఒక గ్రామంలో రెండో ఆపరేషన్ జరిగింది. మేము గ్రామాన్ని చుట్టుముడుతుండగా, ఉగ్రవాదులు వేర్వేరు ఇళ్లలో స్థానాలు ఏర్పరచుకుని మాపై కాల్పులు జరిపారు. ఈ సమయంలో, గ్రామస్తులైన పౌరులను రక్షించడం మాకు పెద్ద సవాలుగా మారింది. ఆ తర్వాత ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చాం. హతమైన ఆరుగురు ఉగ్రవాదుల్లో షాహిద్ కుట్టే అనే వ్యక్తి ఒక జర్మన్ పర్యాటకుడిపై దాడితో సహా రెండు పెద్ద దాడుల్లో పాల్గొన్నాడు. నిధుల సమీకరణ కార్యకలాపాల్లో కూడా అతడి ప్రమేయం ఉంది” అని మేజర్ జనరల్ ధనంజయ జోషి తెలిపారు.

## ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన
# అవకాశాలు చూశారు

- మొదటి పేజీ తరువాయి

పవన, 2000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను వివిధ దశల్లో నెలకొల్పుతారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

**తిరిగి వస్తున్న పరిశ్రమలు %-% ప్రభుత్వ లక్ష్యాలు**

ఐదేళ్ల విరామం తర్వాత రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగం పునరుజ్జీవనం పొందుతోందని మంత్రి లోకేష్ అన్నారు. “గత ప్రభుత్వ హయాంలో పారిపోయిన కంపెనీలన్నీ మళ్లీ ప్రజాప్రభుత్వంలో తిరిగి వస్తున్నాయి. చంద్రబాబు బ్రాండ్ వల్లే రెన్యూ వంటి సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి,” అని పేర్కొన్నారు. 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని తెలిపారు. వచ్చే నెలలోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలనే లక్ష్యంతోనే ఇటువంటి సంస్థలను ప్రోత్సహిస్తున్నామని, ఇక్కడ తయారయ్యే విద్యుత్ రాష్ట్రంతో పాటు దేశ అవసరాలకు ఉపయోగపడుతుందని వివరించారు.

రెన్యూ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకువెళుతోందని, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు ఉన్నాయని కొనియాడారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి, సీఎం చంద్రబాబు విజన్ తోడైందని, ఏపీలో ఏర్పాటు చేస్తున్న ఈ కాంప్లెక్స్ దేశంలోనే అతిపెద్దదని పేర్కొన్నారు. స్థానిక రైతులు సహకరించాలని ఆయన కోరారు.

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు రాకతో స్థానిక రైతులకు ఎకరాకు రూ.35 వేల వరకు కౌలు లభిస్తుందని, వారి పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

పెన్ పవర్
ప్రకాశం



# పేరుకు "మినరల్" విక్రయించేది బోరు "వాటర్"

## రోగాలు కొనితెచ్చుకుంటున్న 'ప్రజలు' పట్టించుకోని'అధికారులు'

**పొదిలి, పెన్ పవర్, మే 16**

పొదిలిలో మినరల్ వాటర్ పేరుతో పెద్ద ఎత్తున మోసం జరుగుతోంది బోరు నీళ్లనే మినరల్ వాటర్ పేరుతో ప్రజలకు అంటగడుతూ మినరల్ ప్లాంట్ల యజమానులు జేబులు నింపుకుంటున్నారు పొదిలి పట్టణానికి నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో గత్యంతరం లేక, ప్రజలు బోరు నీళ్లనే డబ్బులు పెట్టి మరి కొనుక్కొని తాగి రోగాలను కొని తెచ్చుకునే పరిస్థితి నెలకొని ఉంది అధికారుల పర్యవేక్షణ లోపించడంతో మినరల్ ప్లాంట్ల యజమానులకు కాసుల వర్షం కురుస్తోంది అనతి కాలంలోనే మినరల్ ప్లాంట్లను స్థాపించిన యజమానులు ధనవంతుల జాబితాలో చేరిపోతున్నారు నీటి వ్యాపారం లాభసాటిగా ఉండటంతో పొదిలి ప్రాంతంలో మినరల్ వాటర్ ప్లాంట్ లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి మినరల్ పేరుతో మోసం జరుగుతున్నప్పటికీ పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి పొదిలి పట్టణానికి వారాల తరబడి తాగునీటి సరఫరా జరగకపోవడంతో, ఈ అవకాశాన్ని మినరల్ వాటర్ ప్లాంట్ల యజమానులు తమకు అనుకూలంగా మార్చుకొని, బోరు నీళ్లనే ప్రజలకు విక్రయిస్తూ, భారీగా సంపాదిస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని పొదిలిలో మినరల్ పేరుతో సాగుతున్న నీటి వ్యాపారంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## డంపింగ్ యార్డ్ గా మారిన

# వీధి రోడ్డు మార్జిన్

చెత్త సేకరణ వాహనాలు పర్యటిస్తున్నప్పటికీ రోడ్డు మార్జిన్లలో చెత్తాచెదారం వేస్తున్న వీధిలో ప్రజలు

**కొమరోలు పెన్ పవర్ మే 16**

కొమరోలు లోని ఆర్ సి ఎం చర్చి వెనుక వైపు వీధి రోడ్డు మార్జిన్ చెత్తాచెదారంతో నిండి డంపింగ్ యార్డును తలపిస్తున్నది. ఆ వీధులలో చెత్త సేకరణ ట్రాక్టర్లు పర్యటిస్తున్నాయి. అయినప్పటికీ ఆ పరిసర ప్రాంతాల వీధుల ప్రజలు చెత్తాచెదారాన్ని వీధి రోడ్డు మార్జిన్ లో వేయటానికి అలవాటు పడ్డారు. దీనితో ఆ రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షం కురిసినా, చెత్తాచెదారం కుళ్ళి దుర్వాసన వెదజల్లుతున్నది. అప్పుడప్పుడు కొందరు చెత్తాచెదారానికి నిప్పు పెట్టి కాలుస్తున్నారు. కావున ఆర్ సి ఎం చర్చి వెనుక భాగాన నివాస ఉంటున్న వీధుల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి చెత్తాచెదారాన్ని వీధి రోడ్ల మార్జిన్లలో వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని బాటసారులు కోరుతున్నారు.



## టీ5 కాలువకు

# నిధులు కేటాయించాలి

### చెరువులన్నీ నీరుతో నింపాలి
### పోస్ట్ కార్డుల ఉద్యమంలో మల్లపాలెం రైతులు



**పుల్లల చెరువు పెన్ పవర్ మే 16**

టీ5 కాలువకు సర్వే నిర్వహించి, నిధులు కేటాయించి పనులు చేపట్టాలని రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీఎచ్ చెన్నయ్య అన్నారు. శుక్రవారం మల్లాపాలెం గ్రామంలో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో తీగలేరు కాలువ కోసం పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన టి5 కాలువ అర్ధాంతరంగా ఆగిపోయిందన్నారు. టి5 కాలువ పూర్తయితే పుల్లలచెరువు మండలంలోని 44 గ్రామాలకు త్రాగు, సాగునీరు అందుతే రైతాంగం సస్యశ్యామలంగా జీవనం గడుపుతారని అన్నారు. టీ5 కాలువ కింద 11,700 ఎకరాలకు సాగునీరు అందుతాయని తెలిపారు. టీ5 కాలువకు నిధులు కేటాయించి పూర్తిచేసి ఈ ప్రాంత రైతాంగానికి త్రాగు సాగునీరు అందించాలని కోరారు. అలాగే కోట్ల రూపాయల ఖర్చుతో గ్రామాలలో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. టి ఫై కాలువ పూర్తయితే ఉమ్మడివరం దగ్గర ఉన్న ట్యాంకుకు నీరును నింపితే 45 గ్రామాలకు త్రాగునీరు అందుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని నిధులు కేటాయించి టి5 కాలువను పూర్తి చేయకపోతే రైతాంగం అనేక తీవ్రమైన ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తీగలేరు సాధన సమితి కార్యదర్శి జి.గురునాథం మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో వెనుకబడిన ప్రాంతాం పుల్లలచెరువు మండలం కరువు కాటకాలతో వ్యవసాయం చేయలేక నాన్న ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తీగలేరు వచ్చినట్లయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. అన్ని వర్గాల రైతులను కలుపుకొని పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించాలని వెంటనే పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు బాణాల రామయ్య, కుందూరి కోటిరెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, శనగ సుబ్బారెడ్డి, మార్త్రాల నాగిరెడ్డి, నారు కొండారెడ్డి, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పోస్ట్ కార్డు ఉద్యమంలో పాల్గొన్నారు.



## బస్టాండు ప్రాంగణంలో సౌకర్యాల

# కల్పనపై దృష్టి సారించాలి

### – జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా










**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 16**

బస్టాండు ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరుగుదొడ్లు, ప్రాంగణంలో పారిశుధ్యము, దుకాణంలోని వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ విక్రయిస్తున్న ధరలు, విచారణ కేంద్రం, బస్సుల టైమ్ టేబుల్, ఫిర్యాదుల పెట్టె, పార్సెల్ కౌంటర్ , తదితర విభాగాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బస్టాండ్ లోని దుకాణాల్లో నిర్ణీత ధరల కంటే అధిక రేట్లకు ఏవైనా విక్రయిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రీజినల్ మేనేజర్ జి. సత్యనారాయణను ఆదేశించారు. ప్రాంగణంలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నందున బస్టాండ్ ప్రాంగణాన్ని కూడా శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. బస్సుల కోసం బస్టాండ్ లో వేచి ఉండే ప్రయాణికులకు అవసరమైన సీట్లు, ఫ్యాన్లు, టాయిలెట్స్ లో సక్రమంగా నీరు ఉండేలా చూడాలని ఆదేశించారు. బస్టాండు ప్రాంగణంలో మంచి వాతావరణం ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ఆయా విషయాలలో ప్రయాణికులకు ఏదైనా ఇబ్బంది కలిగితే అధికారుల దృష్టికి తీసుకువెళ్లేలా ఒక ఫోన్ నంబరు కూడా అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, డిపో మేనేజర్ శ్రీనివాసులు, సూపర్వైజర్ ఫణి కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ మే 16**

మహిళలు ఆర్థికంగా సాధికారత సాధించాలని, స్వశక్తితో ఎదగాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ చెప్పారు.బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులోని డాన్ బోస్కో ఐటిఐ సెంటర్లో మహిళలకు ఇస్తున్న టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. మెరుగైన జీవనోపాధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న మహిళతో ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. వారి కుటుంబ నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ దిశగానే పలు పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 31 సెంటర్లలో టైలరింగ్ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. మూడు నెలల పాటు జరిగే ఈ ట్రైనింగులో ప్రస్తుతం 4233 మంది శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్హులందరూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.

# ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఉప్పలపాడు వైద్యాధికారి సుగుణ కుమార్**




**పొదిలి, పెన్ పవర్, మే 16**

వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుగుణ కుమార్ కోరారు శుక్రవారం నాడు జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా డాక్టర్ సుగుణ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ సుగుణ కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి దోమ కాటు వల్ల వస్తుందన్నారు అందువల్ల ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలో నీటి నిల్వల పట్ల అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, దోమకాటు నుండి రక్షణ కోసం విధిగా దోమతెరలు వాడాలని చెప్పారు అలాగే గ్రామస్తులకు డెంగ్యూ లాంటి వ్యాధుల పట్ల అవగాహన కలిగించారు అనంతరం గ్రామస్తులు, సిబ్బంది చేత ప్రతిజ్ఞ కూడా చేయించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుగుణ కుమార్ తో పాటు సిహెచ్ఓ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఎల్ శ్రీనివాసరెడ్డి, పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాటూరిని పరామర్శించిన డాక్టర్ గీత



**పొదిలి, పెన్ పవర్, మే 16**

పొదిలి మండల మాజీ జెడ్పిటిసి, సీనియర్ తెలుగుదేశం నాయకులు వెంకటనారాయణ బాబు ను స్థానిక ప్రముఖ మహిళా డాక్టర్, మాజీ సర్పంచ్, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యురాలు స్వర్ణ గీత పరామర్శించారు వెంకటనారాయణ బాబు అనారోగ్యంతో ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది, పొదిలికి విచ్చేశారు ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ స్వర్ణ గీత పొదిలిలోని వెంకటనారాయణ బాబు స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శిం చి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అలాగే ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని స్వర్ణ గీత సూచించారు.

# అరివేముల గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**వైద్యాధికారి పుండరీకాక్షరావు**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 16**

చంద్రశేఖరపురం మండల పరిధిలోని అరివేముల గ్రామమందు అరివేముల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుర్వేద వైద్య మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుండరీకాక్షరావు ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అరివేముల మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలకు 65 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి,ఆయాసం, దగ్గు, బిపి, షుగరు మొదలగు దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆరోగ్య సమస్యల వల్ల అనేకమంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి ప్రసాదించిన ఆయుర్వేద మందుల ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు పొందాలని అన్నారు. మన పూర్వీకులు ఆయుర్వేద మందుల ద్వారా వంద సంవత్సరాలు పైగా ఆరోగ్య వంతులుగా ఉన్నారన్నారు.అనంతరం యోగా ఇన్స్పెక్టర్ షేక్ ఖాజాదావుద్ అవసరమైన వారికి యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్మసిస్ట్ మంజూర్ అహమద్, యెగా ఇస్ట్రక్టర్ దావుద్, ఆర్ ఎం పి వైద్యులు పాచ్చా సాహెబ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అయ్యలూరివారిపల్లిలో టిడిపి గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు**



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ మే 16**

చంద్రశేఖరపురం మండలంలోని అయ్యలూరివారిపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షునిగా ముత్యాల వెంకటేశ్వర రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా చిన్నారుల శ్రీనివాసులు ను అలాగే బూత్ కన్వీనర్ గా సమ్మన తిరుప తయ్యను గ్రామములోనీ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన ముగా ఎన్నికైన గ్రామ కమిటీలోని సభ్యులు పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తల సమస్యలను పరిష్కరానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి రామచంద్రరెడ్డి, అట్లూరి రామకృష్ణంరాజు, యూనిట్ ఇంచార్జి కోనంగి వెంకట కొండయ్య, కోటగిరి ప్రసాద్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం వరకు చల్లని వాతావరణంతో ఉపశమనం

**ఉదయం నుంచి కొనసాగిన చల్లని వాతావరణం.**

**ఆకాశ మేఘాలతో నిండి వర్షం పడుతుందా అన్నట్టుగా మారిన వాతావరణం.**

**ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చల్లని వాతావరణంలో సేద తీరిన ప్రజలు.**

**కొమరోలు పెన్ పవర్ మే 16**




గత రెండు మాసాలుగా తీవ్రమైన ఎండలతో, వడగాడుపులతో అల్లాడిపోయిన ప్రజలు శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చల్లని వాతావరణంలో సేద తీరారు. గత రెండు రోజులుగా అప్పుడప్పుడు చిరుజల్లు కురుస్తున్నాయి. అయితే ఆ వెంటనే మళ్ళీ ఎండలు తీవ్రంగా ఉంటూ ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఉదయం 7:00 నుంచి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీనితో మధ్యాహ్నం 11 గంటలకే ప్రధాన వీధులు నిర్మానుషంగా మారుతున్నాయి. సాయంత్రం 6 గంటల లోపు ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే హడలిపోతున్నారు. పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించడంతో చిన్నారులు ఇళ్ల వద్దనే ఉంటున్నారు. వారు ఆ టలు ఆడుకునేందుకు బయటికి వెళ్లాలని మారం చేస్తున్నప్పటికీ తల్లిదండ్రులు వారిని సాయంత్రం 6 గంటలకు బయటికి పంపడం లేదు. అయితే శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆకాశం మేఘాలతో నిండి చల్లని వాతావరణం కనిపించింది. దీనితో ప్రజలు చల్లని వాతావరణంలో కొంత సేద తీరారు. ఒక దశలో వర్షం వస్తుందా అన్నట్లుగా వాతావరణం మారిపోయింది .అయితే వర్షం జాడ కనుచూపుమేరలో కనిపించలేదు .ఇక మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎండ తీవ్రత కొనసాగింది.

# ఈ నెల 20న జాబ్ మేళా

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 16**

జిల్లా ఉపాది కార్యాలయం, ఒంగోలు వారి ఆధ్వర్యములో కే.ఎ.ల్ గ్రూప్, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, శ్రీ చక్ర హుండాయ్ కంపెనీ లో పికింగ్, ప్యాకింగ్, స్టొయింగ్, సార్టింగ్, లోడింగ్, ప్రమోటర్లు సేల్స్ ఎగ్జిక్యూటివ్ సెక్టార్ లలో వివిధ రకాల ఖాళీలను భర్తీచేయుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.భరద్వాజ్ ఒక ప్రకటన లో తెలియజేశారు. ఏదైనా విభాగంలో ఐ.టి.ఐ, డిప్లమో, టెన్త్, ఇంటర్మీడియేట్, ఏదైనా డిగ్రీ చదువులు పూర్తి చేసిన వారికి ఇంటర్వ్యూ లు జిల్లా ఉపాధి కార్యాలయం, ఒంగోలు నందు ఈ నెల 20 వ తేదీన (మంగళవారం) ఉదయం 10:00 గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు జీతం నెలకు 10,000/- నుండి 19,000/- వరకు ప్లస్ పనితీరు ఆధారంగా ఆకర్షణీయమైన ప్రోత్సాహకం ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలోని 18సం, నుండి 29 సం,మధ్య గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, ఇంటర్వ్యూ కు ఆధార్ కార్డు.. సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరములకు 9 లేదా ఆఫీసు పని సమయాలలో 08592 281776 లను సంప్రదించాలన్నారు.

# సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**గిద్దలూరు పెన్ పవర్ మే 16**

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలోని శ్రీనివాస నగర్, పాములపల్లె రోడ్డు, నల్లబండ బజారు, టీచర్స్ కాలనీలలో దాదాపు రూ. కోటి రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సిమెంట్ రోడ్ల నిర్మాణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం నాడు శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిపదం దూసుకుపోతుందని ఎమ్మెల్యే అన్నారు. గతంలో వర్షం పడితే అడుగు తీసి అడుగువే లేని ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామని అతి త్వరలో ప్రతి ఇంటికి 24 గంటల పాటు ఉచిత మంచినీటి సదుపాయాన్ని కల్పిస్తామని అన్నారు. పాఠశాలలు తెరిచే సమయానికి తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థి తల్లికి రూ 15 వేలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని గిద్దలూరులో ఇచ్చిన మాట ప్రకారం రైల్వే ఓవర్ బ్రిడ్జి కానీ సగిలేరు వాగు కు రక్షణ గోడ నిర్మించడం కానీ పట్టణంలో నీటి సమస్య పరిష్కారానికి ఇప్పటికే ప్రభుత్వం 160 కోట్లు కేటాయించింది అన్నారు. ఈ ప్రభుత్వం అభివృద్ధికి చిరునామా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు అభివృద్ధి చేసేందుకు ప్రజలు మరింత శక్తినివ్వాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, కమిషనర్ శ్రీనివాసులు, పట్టణ కౌన్సిలర్లు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షీణిస్తున్న మానవ సంబంధాలు

## జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూపరెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ మే 16**

కుటుంబమే మనిషికి బలం.అలకలు,కోపాలు,తగవులు ఎన్ని వున్న చిన్న కష్టం వస్తే చాలు పరుగున వచ్చి వాలి పోతుంది కుటుంబం.ఆపదల్లో అయినవారు ఇచ్చే ధైర్యం మరెవ్వరు ఇవ్వలేరు ఆధునిక కాలంలో ఉమ్మడి కుటుంబాలు పోయి,చిన్న చిన్న కుటుంబాలు ఏర్పడ్డాయి. చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అనే నినాదం బాగా ప్రాచుర్యం పొందిందని. జనాభా పెరుగుదల నియంత్రణ చేసే విషయంలో ఈ నినాదం అందరినీ ఆకట్టుకుందని జనవిజ్ఞానవేదిక రాష్ట్రనాయకులు ప్. స్వరూపరెడ్డి పేర్కొన్నారు . శుక్రవారం నాడు జనవిజ్ఞానవేధికలో జరిగిన ఒక కార్యక్రమంలో స్వరూపరెడ్డి పాల్గొని కుటుంభ వ్యవస్థపై ప్రసంగించారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అనేది ఒక ఆదర్శనీయమైన వ్యవస్థ.ఒకప్పుడు తాత, అమ్మమ్మలతో పిల్లలు సరదాగా గడిపేవారు. వారు కథలు చెప్పేవారు.పిల్లలు ఆసక్తిగా వినేవారు.ఒకప్పుడు వ్యవసాయ రంగం మాత్రమే అభివృద్ధి చెందటం వల్ల,ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువమందినివసించేవారని.అప్పుడు కుటుంబ ఖర్చులు కూడా తక్కువే. ఇప్పుడు ఎక్కువ మంది చదువు కుంటున్నారు.ఇతర రంగాలు కూడా అభివృద్ధి చెందారు.పట్టణాలు పెరిగాయి.ఆదాయంతో పాటు,ఖర్చులు కూడా పెరిగాయి. పెరిగిన ధరలతో పట్టణాల్లో అందరూ కల్సి నివసించడానికి వీలు పడదన్నారు. పిల్లలకు బేబీ కేర్ కేంద్రాలు,



వృద్ధులకు వృద్ధాశ్రమాలు మాత్రమే ఆసరాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.గ్రామాల్లో కూడా ఉపాధి అవకాశాలు పెద్దగా ఉండటం లేదన్నారు. అందువల్ల వలసలు పెరిగి గ్రామాలు ఖాళీ అవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. పట్టణాల్లో భార్య భర్తలిద్దరూ ఉద్యోగాలుచేస్తున్నారని.పెరిగిన పని ఒత్తిడి వల్ల వారు కల్సి మాట్లాడు కునే అవకాశం కూడా ఉండటం లేదన్నారు. ప్రతి వ్యవస్థ లో మంచి,చెడు వుంటాయని. ఉమ్మడి కుటుంబాల్లో స్త్రీలకు ఆర్థిక స్వాతంత్రం ఉండేది కాదని. పురుషుల ఆధిపత్యం ఎక్కువగా ఉండేదని.అప్పట్లో కూడా గృహ హింస ఉండేదన్నారు. కాకపోతే ఒకరి సాధక బాధకాలని ఇంకొకరికి చెప్పుకునే అవకాశం కొంత ఉండేదని పేర్కొన్నారు.ఇప్పుడు కూడా సామాజిక మధ్యమాలని ఉపయోగించుకుని కొందరు వాట్సప్ గ్రూపుల ద్వారా అప్పుడప్పుడు ఆత్మీయ కలయిక పేరుతో కలిసే ప్రయత్నం చేస్తున్నారనితెలిపారు. ప్రకృతిలో మార్పులు సహజం.స్నేహితులు, బంధువులు మనకి భరోసాను ఇస్తారు.కరోనా కాలంలో తోటి మనిషి యొక్క అవసరం ఎంటో తెలిసిందని. పాత వ్యవస్థ తిరిగి రాదని. ఉన్న వ్యవస్థలో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకోవడానికి కృషి చేయాలన్నారు.

## పలుకూరులో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన





**కందుకూరు పెన్ పవర్, మే 16**

మండలంలోని పాలూరు యూనిట్ పలుకూరు విలేజ్ లో మండల అధ్యక్షుడు నార్నే రోశయ్య ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే గ్రామ సభ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ మండల అధికారి ధనమ్మ మాట్లాడుతూ పి ఎమ్ డి ఎస్ 25 రకాల విత్తనాలను భూమిలో వేసుకోవడం వల్ల భూసారం పెరిగి ప్రధాన పంటకు మంచి సారవంతమైన శక్తిని ఇస్తుందని తెలియపరిచారు. శనగ పంటలు ఎండు తెగులు నివారించడానికి వాటి పద్ధతులను తెలిపారు. పొగాకు పంటలు మల్లి నివారించడానికి వాటి నివారణ పద్ధతులు తెలిపారు. డిఎంఎంటి మాధవరావు మాట్లాడుతూ ఏటీఎం మోడల్స్ గురించి తెలియజేశారు. ఎన్ పి ఎం షాప్స్ ఇన్పుట్సు కషాయం గురించి తెలియజేశారు. గ్రామ పెద్దలు లీడర్లు రైతులు మహిళా రైతులు ఇంటర్ లెవెల్ ఐ సి ఆర్ పి లు హెల్త్ న్యూట్రిషన్ ఐ సి ఆర్ పి లు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోశయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ విద్యార్థి చదువుకు వితరణ



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 16**

తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట సురభి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ మూడవ సంవత్సరం చదువుతున్న సురారపు పూజితకు ప్రవాస భారతీయుడు బొంత శామ్యూల్ సమకూర్చిన 25 వేల రూపాయలు విలువైన మెడికల్ బుక్స్, స్టెతస్కోప్, నూతన వస్త్రాలను సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మండవ మురలీకృష్ణ అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మండవ మురలీకృష్ణ మాట్లాడుతూ పూజితకి గత రెండు సంవత్సరాలుగా ఉన్నత చదువు నిమిత్తం ఆర్థిక చేయూత అందిస్తున్నామని, భవిష్యత్తులో కూడా పూజితకు ట్రస్ట్ తరుపున సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారుడు మండవ సుబ్బారావు, ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్ భాష, సింగంశెట్టి జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### 17వ తేదీ శనివారం కొమరోలులో

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహణ

**నంద్యాలలోని శాంతిరాం మెడికల్ కాలేజీ మరియు జనరల్ ఆసుపత్రి సౌజన్యంతో కంటి వైద్య శిబిరం.**

**గోపానిపల్లి రోడ్డు లోని ఎస్ వి బి ఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో కంటి వైద్య శిబిరం నిర్వహణ.**

**ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహణ.**

**కొమరోలు పెన్ పవర్ మే 16.**

నంద్యాలలోని శాంతిరాం మెడికల్ కాలేజ్ మరియు జనరల్ ఆస్పత్రి సౌజన్యంతో ఈనెల 17వ తేదీ శనివారం కొమరోలులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లుగా కంటి వైద్య శిబిర ఇంచార్జ్ ఆది ఎస్ వి బి ఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె పి గురువయ్య తెలిపారు . కొమరోలు లోని గోపాన్ని పల్లి కి వెళ్లే రోడ్డులో గల ఎస్వీబీఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆ కళాశాల కరస్పాండెంట్ కేపీ గురువయ్య సహకారంతో శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లుగా వారు తెలిపారు. కంటి వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు,



ఆపరేషన్లు అవసరం ఉన్న వారిని గుర్తించి వారిని నంద్యాలలోని శాంతిరాం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని వారు తెలిపారు. రోగితోపాటు రోగికి సహాయకులుగా వచ్చే ఒకరికి ఉచిత రాకపోకల సౌకర్యం భోజన వసతి సౌకర్యం కల్పిస్తామని అని చెప్పారు .అందువల్ల కొమరోలు మండలంలోని ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంటి వైద్య శిబిరం ఇంచార్జి ఆది, ఎస్ వి బి ఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కేపీ గురువయ్య కోరారు.

## పలువురికి బుర్రా పరామర్శ



**కందుకూరు పెన్ పవర్, మే 16**

కందుకూరు నియోజకవర్గం లో పలు కుటుంబాలను సందర్శించి వారిని మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదం కి గురైన దండే రమేష్ ఇంటికి వెళ్లి మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు ఉచ్చులూరి రవింద్ర తల్లి ఇటీవల అనారోగ్యం తో మరణించడం వలన కందుకూరు లోని రవీంద్ర ఇంటికి వెళ్లి బుర్రా పరామర్శించారు. గుడ్లూరు మండలం చెంచిరెడ్డిపాళెం గ్రామం లో ఇటీవల వ్యవసాయం లో నష్టం వచ్చి ఆర్థిక ఇబ్బందుల వలన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మండల మాజీ రైతు విభాగం అధ్యక్షులు నరాల శ్రీనివాసులురెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుంది అని చెప్పి శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బుర్రా వెంట వైసిపి నాయకులు తోకల కొండయ్య, అప్పనబోయిన రాజేష్, బిల్లా రమణయ్య, గంగిరెడ్డి, రఫీ, పోతురాజు, రాజేష్, రహీం, అయ్యన్న, నలమోతు చంద్రమౌళి తదితరులు ఉన్నారు.





### అనుమానాస్పదంగా

## వ్యక్తి మృతి



**సీతారాంపురం పెన్ పవర్–మే 16**

స్థానిక ఆరు లైన్ల జాతీయ రహదారి సమీపాన శుక్రవారం ఉదయం నల్ల మేకల వెంగయ్య (63)అనే వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... మండలంలోని గుండుపల్లి గ్రామానికి చెందిన వెంగయ్య రెండు రోజుల క్రితం కట్టెల కోసం అడవికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో దారి తప్పి జాతీయ రహదారి వద్ద నుంచి వస్తూ మృతి చెందాడన్నారు. తల, శరీరంపై గాయాలు ఉండడంతో వెంగయ్య మృతి పై పలు అనుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతుడికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నేషనల్ డెంగ్యూ డే

### సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం




**సీతారాంపురం పెన్ పవర్– మే16**

నేషనల్ డెంగీ డే సందర్భంగా సీతారామపురం మెడికల్ ఆఫీసర్ గారి ఆధ్వర్యంలో నుండి ర్యాలీ కార్యక్రమము చేపట్టడం జరిగినది. ర్యాలీ నందు చేయి చేయి కలుపుదాము –డెంగీ వ్యాధిని అరికడదాము, దోమల పెరుగుదలను అరి కడదాము –ఆరోగ్యాన్ని కాపాడుదాము, ప్రతి శుక్రవారం –డ్రై డే ని పాటించండి –ఆరోగ్యముగా జీవించండి. అనే నినాదములతోటి ప్రజలకు అవగాహన కల్పించడము జరిగినది. డెంగీ జ్వరము ఏడీస్ ఈజీప్ట్ దోమల ద్వారా వచ్చునని ఈ దోమలు పగలే కుట్టునని మరియు ఈ దోమలు గ్రుడ్ల నందు లోను ఈ వైరస్ ఉండునని వివరించడము జరిగినది.అందువలన ప్రతి ఒక్కరు ఇండ్ల నందు ప్రతి శుక్రవారము ఫ్రై డే డ్రై డే పాటించి నిలువవుండే నీరు శుభ్రముగా పారాబోసి తోట్లు పాత్రలు ఎండబెట్టి మరల నీళ్లు పట్టుకొనవలెను. మరియు జ్వరము వచ్చిన వెంటనే నకు వచ్చి పరీక్షలు చేయుంచు కొన వలసినదిగా వివరించడము జరిగినది. ఈ కార్యక్రమములో, ఆషా లు, స్టాఫ్ పాల్గొన్నారు.

## బలిజ విద్యార్థులు ప్రతిభా పురస్కారాల కోసం పేర్లు నమోదు చేసుకోవాలి

**కందుకూరు పెన్ పవర్, మే 16**

ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కందుకూరు శాఖ ద్వారా నెల్లూరు జిల్లా లోని కందుకూరు నియోజక వర్గం పరిధిలో గల గ్రామాలు, పట్టణాల నుంచి 2024–2025 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రతిభ కనపరచిన బలిజ విద్యార్థులకు కందుకూరు నియోజక వర్గం కాత్వ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అంద జేయుటకు నిర్ణయించినట్లు కాపు ఉపాధ్యాయ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు డి.రామ మోహన్ రావులు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.10వ తరగతి లో ప్రభుత్వ పాఠశాలలో చదివి 550 ఆపైన మార్కులు సాధించిన బలిజ విద్యార్థులు. ప్రైవేటు పాఠశాలల్లో చదివి 570 ఆపైన మార్కులు సాధించిన బలిజ విద్యార్థులు ఈ పారితోషికం పొందుటకు అర్హులుగా పేర్కొన్నారు. పైన పేర్కొన్న ప్రకారం మార్కులు సాధించిన బలిజ విద్యార్థులు మీ మీ మార్కుల లిస్టు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్లను ఈ క్రింద తెలియపరచిన కందుకూరు నియోజక వర్గ కాత్వా బాధ్యులకు వాట్సప్ ద్వారా పంపి 31.05.2025 లోగా నమోదు చేయించు కోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతిభా పురస్కారాలు అందజేయు తేది , వేదిక ప్రతిభా పురస్కార విజేతలకు ఫోన్ ద్వారా తెలియ జేయడం జరుగు తుందని కాత్వా సంఘ నేతలు అన్నారు. దరఖాస్తు దారులు తమ వివరాలను తోట పెద మాలకొండయ్య, సెల్ నెంబర్: 9490179913, కొరివి నాగేశ్వరరావు, సెల్ నెంబర్: 9948594904, డాక్టర్ నాయుడు మాల్యాద్రి, సెల్ నెంబర్:99488 89680, ఆవుల శ్రీనివాసులు, సెల్ నెంబర్: 9490761022 లకు పంపించాలని కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు కమతం సుబ్బారావు, డి.రామ మోహన్ రావు తదితరులు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సూచించారు.

పెన్ పవర్
గుంటూరు। బాపట్ల। పల్నాడు

## బహుజన సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ గుదే రాజారావు నియమించడం జరిగినది.శ్రీ బందెల గౌతం కుమార్ రాష్ట్ర అధ్యక్షులు బహుజన సమాజ్ పార్టీ

**ఓఎన్ పవర్ బ్యూరో బాపట్ల మే 16:**

బహుజన సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ గుదే రాజారావు ని నియమించినట్టు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమారు ప్రకటించారు.బహుజన సంకల్ప సభకి బాపట్ల విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు నియమించే క్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ గుదే రాజారావు ను నియమించినట్లు విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ లు తమ్ములూరి వెంకయ్య,చిట్టి మల్ల సంగీతరావు,నియోజవర్గ ఇన్చార్జిలు డొక్కా శీను బాబు, మంద జోసెఫ్,సీనియర్ నాయకులు గడ్డం ఏలియా,పాలపర్తి సంతమ్మ,నల్లమోతు శామ్యూల్ జాన్సన్,జోసెఫ్,కోప్పూరి రాజారావు,తదితరులు పాల్గొన్నారు.






# పాపపు పుట్ట పగలింది...
# ఇక్కడ కంచే చేనుమేసింది..

**ఇరువురు మున్సిపల్ ఉద్యోగుల అవినీతికి**

**15 మున్సిపల్ ఉద్యోగులు, అధికారులపై చర్యలు**

**చిలకలూరిపేట మున్సిపల్ చరిత్రలో భారీ కుంబకోణం**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే16 :**

చిలకలూరిపేట: తప్పు చేసిన వారే కాదు.. ఆ తప్పు కప్పిపుచ్చటం, పర్యవేక్షణ నిర్వహించాల్సిన అధికారులు పట్టినట్లు వ్యవహరించటంతో చిలకలూరిపేట పురపాలక సంఘంలో ఎన్నడూ లేని విధంగా అధికారులు, ఉద్యోగులపై చర్యలకు ఉన్నతాధికారులు సమాయుత్తమయ్యారు. కంచే చేనును మేసిన విధంగా ప్రజాధనానికి బాధ్యులుగా ఉన్న మున్సిపాలిటీలో ఇరువురు ఉద్యోగులు చేసిన అవినీతి, ఇతర అధికారుల మెడకు చుట్టుకుంది. గతంలోనే లక్షల కొద్ది అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చినా, నాటి అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి, తప్పును కప్పి పుచ్చి, ఏదో చేశామని ప్రజలను భ్రమల్లో ముంచేత్తిన మున్సిపల్ అధికారులకు కొత్త కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే కొంతమంది అధికారులను బాధ్యులను చేస్తూ మున్సిపల్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోగా, మరికొందరూ కూడా ఈ అవినీతి కుంబకోణంలో బాధ్యులు కానున్నారు. మొత్తం ఈ వ్యవహారంలో 15 మంది మున్సిపల్ అధికారులు, ఉద్యోగుల ఉద్యోగాలకు ఎసరు వచ్చినట్లు తెలిసింది. చిలకలూరిపేట మున్సిపాలిటీ చరిత్రలోనే ఇంత మొత్తంలో అధికారులపై చర్యలు తీసుకున్న ఘటనలు లేవు.

**అసలేం జరిగిందంటే....**

పురపాలక పరిపాలన శాఖ,కమిషనర్ %ఇ% డైరెక్టర్ నుండి ఈ నెల 14వ తేదీ అందిన లేఖ %ష్ట్ర-11037/82/2023/ధ%1-2 అనుసరించి ఈ మొత్తం భాగోతం మరోసారి మున్సిపాలిటీని కుదిపేసింది. చిలకలూరిపేట మున్సిపాలిటీలో గతంలో వెలుగులోకి వచ్చిన నిధుల దుర్వినియోగ ఘటనపై పురపాలక పరిపాలన శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఐ. గంగాభవాని రూ.34,34,397లను నకిలీ రశీదుల ద్వారా దుర్వినియోగం చేసినట్లు గుర్తించబడింది. ఈ మొత్తం నుండి రూ.12,94,024/-ను తిరిగి చెల్లించినప్పటికీ మిగిలిన రూ.21,40,373లు ఇంకా వసూలు కావాల్సి ఉంది. ఈ అవినీతి ఇలా ఉంటే జూనియర్ అసిస్టెంట్ షరాఫ్‌గా పనిచేసిన నక్క జెస్సీ ప్రవీణ్ కుమార్ రూ.13,67,185లను బ్యాంకులో జమచేయకుండా దుర్వినియోగం చేసినట్లు నిర్ధారించారు. ఈ రెండు ఘటనలపై చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో (ఎఫ్ ఐ ఆర్ నంబర్ 25/2025 %ఇ% 26/2025, తేది: 25.01.2025) కేసులు నమోదు చేయబడ్డాయి.

**ఏవరెవరు బాధ్యులు...**

ఈ అవినీతి చోటు చేసుకున్న సందర్బంలో ప్రత్యక్షంగాని, పరోక్షంగాని, పర్యవేక్షణ లోపం కారణంగా పలువురు అధికారులు, ఉద్యోగులు బాధ్యులుగా పురపాలక పరిపాలన శాఖ కమిషనర్ %ఇ% డైరెక్టర్ నిర్ణయించారు. ఈ సంఘటనలకు సంబంధించి ముగ్గురు మునిసిపల్ కమిషనర్లు(ఇందులో కొంతకాలం ఇన్‌చార్జి కమిషనర్‌గా వ్యవహరించిన వారు కూడా ఉన్నారు.) ఆరుగురు ఉద్యోగులు జూనియర్ అసిస్టెంట్లు షేక్ కాలేషా, జి వెంకటేశ్వర్లు, గురువయ్య,షేక్ జమీర్, డి రమేష్‌బాబు,ఇరువురు మేనేజర్లు విజయలక్ష్మి, నగీనా సుల్తానా బేగం, నలుగురు రెవిన్యూ క్లర్కులు జి శ్రీనివాసమూర్తి, జి వెంకటేశ్వర్లు, షేక్ అల్లాబక్షు, అబ్దుల్ ఖాదర్‌లు ఉన్నారు. ఇక అకౌంట్ విభాగంలో ఇరువురు కె మానసకృష్ణ ధనలక్ష్మిలపై చర్యలు తీసుకోనున్నారు.

**చర్యలు ఏలా ఉండబోతున్నాయి ?**

పురపాలక పరిపాలన శాఖ కమిషనర్ %ఇ% డైరెక్టర్ లేఖ అనుసరించి నిధులు దుర్వినియోగం చేసి అవినీతి పాల్పడిన ఇరువురు ఉద్యోగులపై క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని గంగాభవాని ఉద్యోగం తొలగించాలని, అవినీతికి పాల్పడిన వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేయాలని సూచించారు. ఈ చర్యలతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత రికార్డులను భద్రంగా దాచాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వబడ్డాయి. ఈ మొత్తం వ్యవహారంచిలకలూరిపేటలో సంచలనం గా మారింది. ఎవరిపై ఏఏ చర్యలు ఉండబోతున్నాయో ఉద్యోగులు, అధికారులు హడలిపోతున్నారు.

# బాపట్లలో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ

**ప్రధాన వీధులలో జాతీయ జెండా మెరుపు**

**ర్యాలీలో పాల్గొన్న కూటమి నాయకులు,ప్రభుత్వ అధికారులు**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 16:**

బాపట్ల పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ చీల్ రోడ్ సెంటర్ వద్ద నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ఘనంగా నిర్వహించారు. అనంతరం అగ్నివీర్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ గ్లోరియ మాట్లాడుతూ... పహల్గామ్‌లో భారతీయులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన నేపథ్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ...మాలో మాకు చిచ్చులు పెట్టాలని చూస్తే సాహించేది లేదు. మేము తలుచుకుంటే పాకిస్తాన్ని మ్యాప్ లో లేకుండా చేస్తాం. మేమందరం భారతదేశ ముద్దుబిడ్డలం. ఎవరైనా దాడి చేస్తే మనందరం కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గ్లోరియా, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, రాష్ట్ర మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, బాపట్ల తాసిల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల పట్టణ టిడిపి అధ్యక్షులు గోలపాల శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, మీడియా మిత్రులు,పట్టణ సీఐ రాంబాబు, మాజీ సైనికులు, టీడీపీ సీనియర్ నాయకులు జయప్రకాష్ నారాయణ, నక్కల వెంకటస్వామి భూపతి రావు బిజెపి జిల్లా మాజీ పార్టీ అధ్యక్షుడ యార్లగడ్డ లక్ష్మీనారాయణ బాపట్ల ప్రజానీకం పాల్గొన్నారు.











# డ్రోన్‌లతో అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను సమర్ధవంతంగా కట్టడి చేయవచ్చు

**జిల్లా ఎస్పీ తుషార్ డూడి -జిల్లా పోలీస్ శాఖకు 3 డ్రోన్ లను బహుకరించిన దాతలు**

**దాతలను అభినందించి ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ**

**పోలీస్ యంత్రాంగం మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు డ్రోన్ లు ఎంతగానో దోహద పడతాయి.**









**పెన్ పవర్, మే 16,అద్దంకి**

పోలీస్ శాఖలో సాంకేతికతను వినియోగించుకొని సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు డ్రోన్లు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీస్ యంత్రాంగం అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సులువుగా కట్టడి చేసేందుకు ఉపయోగపడే అత్యాధునిక డి జె ఐ ఎయిర్ 3%ఐ% డ్రోన్ లను దాతలు శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సమక్షంలో మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు స్టేషన్ లకు పోలీస్ అధికారులకు అందజేసినారు. మార్టూరు గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు , సభ్యులు కలిసి మార్టూరు పోలీస్ స్టేషన్ కు డ్రోన్ ను బహుకరించారు. దానిని ఎస్పీ చేతుల మీదుగా మార్టూరు సిఐ శేషగిరిరావు అందుకున్నారు. బల్లికురవ మండలానికి చెందిన సూర్య డైరీ యజమాని ఇప్పర్ల అంజిరెడ్డి, సంతమాగులూరు మండలం కామేపల్లి గ్రామానికి చెందిన గాడిపర్తి రామకృష్ణ లు బల్లికురవ,సంతమాగులూరు పోలీస్ స్టేషన్లకు రెండు డ్రోన్ లను బహుకరించారు. వాటిని ఎస్పీ చేతుల మీదుగా సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజుల చేతుల మీదుగా అందుకున్నారు. డ్రోన్లను బహుకరించిన దాతలను జిల్లా ఎస్పీ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి పోలీస్ శాఖ నుండి అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు డ్రోన్ లు ఎంతగానో దోహదపడతాయన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో సాంకేతికత పాత్ర కీలకమన్నారు. పోలీసు శాఖలో డ్రోన్ ల వినియోగం భద్రతా వ్యవస్థను మరింత సమర్ధవంతంగా మార్చిందన్నారు. పోలీసు సిబ్బంది వెళ్లలేని ప్రాంతాల్లోనూ డ్రోన్ ల సాయంతో నిఘా పెట్టడం ద్వారా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి తక్షణం ఆ ప్రదేశాలకు చేరుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న ప్రదేశాలను డ్రోన్ ల ద్వారా త్వరగా గుర్తించడం ద్వారా వేగవంతంగా సహాయక చర్యలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్‌ను సమర్ధవంతంగా నియంత్రించవచ్చున్నారు. వీఐపీ ల బందోబస్తులలో, తిరునాళ్ళలో , ర్యాలీలు, ఊరేగింపులు జరిగే సమయాలలో డ్రోన్లను వినియోగించుకొని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించవచ్చున్నారు. జిల్లా పోలీస్ శాఖ సాంకేతికను అందిపుచ్చుకొని మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు దోహద పడే డ్రోన్ లను దాతలు బహుకరించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, మార్టూరు ఇన్స్పెక్టర్ శేషగిరి రావు, సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజు, ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, దాతలు గాడిపర్తి రామకృష్ణ, విప్పల అంజి రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు। తిరుపతి। చిత్తూరు

## మంచి నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టిన కమిషనర్ శ్రావణ్ కుమార్



**కావలి పెన్ పవర్ - మే 16**

కావలి పురపాలక సంఘము పరిధిలోని వెంగళ రావు నగర్ 26వ వార్డు నందలి రైల్వే ట్రాక్ సమీపములో ఉన్న కాలువ పారుదల సక్రమముగా లేదని మరియు కాలువ నీరు భూమి లోనికి ఇంకి ఆ ప్రాంత వాసులు వాడుకోనే నీటిలో కలుస్తున్నవని వారికి కలిగినటువంటి సమస్యను మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలలో భాగంగా జె.సి.బితో నీరు పోవుటకు కాలువను ఏర్పాటు చేయించి, తదుపరి కాలువ యందు మురికి నీరు ఇంకకుండా టెడ్ కాంక్రీటు ఏర్పాటు చేయవలసినదిగా ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

### అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## ప్రతిరోజు వెయ్యి మందికి ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు.





**ఉదయగిరి పెన్ పవర్ - మే 16**

వింజమూరు లోని బంగ్లా సెంటర్ సమీపంలో అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. పురోహితుల వేదమంత్రాల నడుమ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ పనులపై వచ్చిన వారికి స్థానిక పేదలకు ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీద అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సహకారంతో సుమారు 61 లక్షల రూపాయలతో సుందరంగా అన్నా క్యాంటీన్ భువన నిర్మాణం జరుగుతుందన్నారు. ఆగస్టు నెల ఆఖరుకు పూర్తి చేసేందుకు సన్నహాలు చేస్తున్నామన్నారు సుమారు 1000 మందికి, ఉదయం అల్పాహారం. మధ్యాహ్నం రాత్రికి భోజనం ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. గతంలోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రెండు సంవత్సరాల నిరంతరాయంగా వింజమూరు పట్టణంలో అన్న క్యాంటీన్ సొంత నిధులతో నడిపించడం జరిగిందన్నారు. భవనానికి లిజ్ అగ్రిమెంట్ ముగిసినందున, కొంత సమయం విరామం ప్రకటించామన్నారు. ప్రభుత్వం ద్వారా అన్న క్యాంటీన్ మంజూరైనందున, దీని ద్వారానే పేదలకి రుచికరమైన భోజనం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. త్వరితగతిన భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. రెవెన్యూ కార్యాలయం ముందున్న ఈ ఖాళీ స్థలంలో అవసరమైన భవనాలను నిర్మించి ఈ ప్రాంతాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోనే ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. 2014లో అన్నా క్యాంటీన్ ప్రారంభమై 2019 వరకు నిరంతరాయంగా కొనసాగింది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లను పూర్తిగా నిర్వీరం చేశారని తెలిపారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో ఉన్న క్యాంటీన్లు మొత్తాన్ని అందుబాటులోనికి తీసుకొని వచ్చామన్నారు. అవి కాకుండా కొత్తగా కూడా అవసరమైనచోట్ల అన్నా క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొని వస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్న ఎమ్మెల్యే వద్దకు మహిళలు వారి వ్యక్తిగత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, గువ్వల కృష్ణారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, దొరస్వామి నాయుడు, కే శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు ,బిజెపి ఉపాధ్యక్షులు పి వెంకటనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు దేగ మధు యాదవ్, సర్పంచ్ నల్లగొండ రాయుడు,జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, వసంతరావు, దంతులూరు కిష్టయ్య, గంగ పట్ల హజరత్, దాట్ల రమణారెడ్డి కాంట్రాక్టర్ ధనంజయ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### అనుమానాస్పదంగా

# వ్యక్తి మృతి



**సీతారాంపురం పెన్ పవర్-మే 16**

స్థానిక ఆరు లైన్ల జాతీయ రహదారి సమీపాన శుక్రవారం ఉదయం నల్ల మేకల వెంగయ్య (63)అనే వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... మండలంలోని గుండుపల్లి గ్రామానికి చెందిన వెంగయ్య రెండు రోజుల క్రితం కట్టెల కోసం అడవికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో దారి తప్పి జాతీయ రహదారి వద్ద నుంచి వస్తూ మృతి చెందాడన్నారు. తల, శరీరంపై గాయాలు ఉండడంతో వెంగయ్య మృతి పై పలు అనుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతుడికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## యోగా మహోత్సవం- 2025

**వెంకటాచలం, (పెన్ పవర్) మే 16**

నయాగో ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మరియు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం సంయుక్తంగా "యోగ మహోత్సవం - 2025" ను మే 19, 2025న, ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు ఏ.సీ. సుబ్బారెడ్డి స్టేడియం, నెల్లూరు లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు నయాగో ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ యగ్నేశ్ సింగ్, డైరెక్టర్ డా. జే.కే. స్వప్న, మరియు ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా. ఉదయ శంకర్ అల్లం, శు క్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో జిల్లాలోని ప్రముఖ యోగా గురువులు పాల్గొని, అందరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం ద్వారా యోగ అభ్యాసాన్ని ప్రోత్సహించడం, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఆత్మశాంతిని పెంపొందించడం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయని చైర్మన్ తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించిన వివరాలు, ప్రయోజనాలను మీడియా తో పంచుకున్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. "వంద రోజులు - వంద పట్టణాలు - వంద సంస్థలు" అనే నినాదంతో ఈ యోగ మహోత్సవం నిర్వహించబడుతున్నదని చెప్పారు. ఆఈ కార్యక్రమం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం మరియు నారాయణ విద్యాసంస్థలు సహకారంతో జరుగుతుంది. ఈ సమావేశంలో ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా. ఉదయ శంకర్ అల్లం, యోగా గురువులు వై.వి. ప్రసన్న కుమార్, కోటేశ్వర రెడ్డి, రవీంద్ర వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.




## మామిడి పండ్లలో కాల్షియం కార్బైడ్

## తనిఖీలు చేపట్టిన ఫుడ్ సేఫ్టీ అధికారులు





**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు- మే 16**

ప్రస్తుతం మామిడి పండ్ల సీజన్ కావడంతో ప్రజలు పెద్ద ఎత్తున మామిడి పండ్లను కొనుగోలు చేస్తుంటారు. ఈ నేపద్యంలో విక్రయ దారులు మామిడి పండ్లను మగ్గించేందుకు కాల్షియం కార్బైడ్ అనే రసాయనాన్ని వాడుతున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపద్యంలో నెల్లూరు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి. వెంకటేశ్వర రావు ఆదేశాలతో ఆ శాఖ అధికారులు శుక్రవారం నెల్లూరులోని పలు దుకాణాలను తనిఖీ చేశారు. మామిడి కాయలు విక్రయించే దుకాణాలతో పాటూ మామిడి పండ్లు నిల్వ చేసే కేంద్రాల్లోనూ ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మామిడి పండ్ల శాంపిల్స్ ను సేకరించి పరీక్షలకు పంపారు. దీనిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మాట్లాడుతూ తమ తనిఖీల్లో ఎక్కడా కాల్షియం కార్బైడ్ వాడినట్లు ఆధారాలు లభించలేదని వివరణ ఇచ్చారు. మామిడి పండ్లు పండించే రైతులు, విక్రయించే వ్యాపారులు మామిడిపండ్లను కృత్రిమంగా మగ్గించాలని సూచించారు. మామిడి పండ్లను తినే ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని అధికారులు సూచించారు. మామిడి పండ్లను కొద్ది సేపు నీటిలో నానబెట్టి తర్వాత తింటే ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవని అధికారులు ప్రజలకు సూచించారు.

# నేషనల్ డెంగ్యూ డే

### సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం




**సీతారాంపురం పెన్ పవర్- మే16**

నేషనల్ డెంగీ డే సందర్భంగా సీతారామపురం మెడికల్ ఆఫీసర్ గారి ఆధ్వర్యంలో నుండి ర్యాలీ కార్యక్రమము చేపట్టడం జరిగినది. ర్యాలీ నందు చేయి చేయి కలుపుదాము -డెంగీ వ్యాధిని అరికడదాము, దోమల పెరుగుదలను అరి కడదాము -ఆరోగ్యాన్ని కాపాడుదాము, ప్రతి శుక్రవారం -డ్రై డే ని పాటించండి -ఆరోగ్యముగా జీవించండి. అనే నినాదములతోటి ప్రజలకు అవగాహన కల్పించడము జరిగినది. డెంగీ జ్వరము ఏడీస్ ఈజీప్ట్ దోమల ద్వారా వచ్చునని ఈ దోమలు పగలే కుట్టునని మరియు ఈ దోమలు గ్రుడ్ల నందు లోను ఈ వైరస్ ఉండునని వివరించడము జరిగినది.అందువలన ప్రతి ఒక్కరు ఇండ్ల నందు ప్రతి శుక్రవారము ఫ్రై డే డ్రై డే పాటించి నిలువవుండే నీరు శుభ్రముగా పారాబోసి తోట్లు పాత్రలు ఎండబెట్టి మరల నీళ్లు పట్టుకొనవలెను. మరియు జ్వరము వచ్చిన వెంటనే నకు వచ్చి పరీక్షలు చేయుంచు కొన వలసినదిగా వివరించడము జరిగినది. ఈ కార్యక్రమములో, ఆషా లు, స్టాఫ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చే కులధృవీకరణ పత్రాల్లో మరియు గ్రామ సచివాలయ ఎంట్రీల్లో "ఓసీ వైశ్య" ని ఆర్యవైశ్య గా మార్చండి

### ముఖ్యమంత్రి కి ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ వినతి.



**కావలి పెన్ పవర్- మే16**

గవర్నమెంటు వారు విధివిదానాల ప్రకారం రాష్ట్రంలో ఇంతకుముందు జరిగిన సర్వేలు/ కులగణనలను బట్టి ఉన్న ఆర్య వైశ్యులను వైశ్య/శెట్టి/గుప్త/కోమటి/లాగా వివిధ వర్గాల వారుగా విభజించి చూపడం వలన రాష్ట్రంలో గవర్నమెంటు వారునిర్వహించే అన్ లైన్ వెబ్ సైట్ లలో,యాప్లలో కూడా ఆర్య, వైశ్యులను వివిధవర్గాలుగా చూపించడంజరుగుతోంది. ముఖ్యంగా,మండల రెవెన్యూ అధికారులు ఇచ్చే కులధృవీకరణ పత్రాలలో కూడా"ఒ.సి. వైశ్య" అని మాత్రమేవస్తుంది.అందువలన ఆర్యవైశ్య వర్గాలవారు ఒకవిధమైనతికమకకుగురిఅగుచున్నారు. కావున గవర్నమెంటు వారి ప్రస్తుత జనాభా లెక్కలప్రకారం ఉన్నవారిని,భవిష్యత్తులో జరగబోయే"కుల గణన" విషయంలో గాని యాప్లలో గాని, ఆన్ లైన్ సైట్లలో గాని ఒకే వర్గంగా అదీ"ఆర్య వైశ్య" అనేవిధంగానే ఉండేటట్లు చూడవలసినదిగా కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్,మిత్రబృందం విన్నవించుకున్నారు..ఈ కార్యక్రమంలో



కర్నూల్ అర్బన్ డెవలప్ మెంట్ ఆథారిటి ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కావలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్, డా.పాదర్తి నాగరాజు, పల్లెపోతుల వెంకటేశ్వర్లు, పలువురు ముఖ్యమంత్రి ని కలిసి వినతిపత్రం అందించారు.తప్పకుండా పరిశీలిస్తామని చంద్రబాబు తెలిపినట్లు తెలియజేశారు.

### ముఖ్యమంత్రిని

## మర్యాదపూర్వకంగా కలిసిన చేజర్ల.

**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు - మే 16**

తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి అమరావతి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు విషయాలపై ముఖ్యమంత్రితో చర్చించడం జరిగింది.



## అనంతపురంలో వివాహ కార్యక్రమానికి హాజరైన ఇంటూరి

పరిటాల శ్రీరామ్ ను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, మే 16**

అనంతపురం ఇంద్రప్రస్థ జిఎంఆర్ కాంపౌండ్ నందు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు కుమార్తె చరిత, రాహుల్ ఆదిత్య ల వివాహ కార్యక్రమమునకు సహచర శాసనసభ్యులతో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ని ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం లో శుక్రవారం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పరిటాల శ్రీరామ్ నివాసంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని సహచర శాసనసభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి యువ నాయకులు పరిటాల శ్రీరామ్ ను ఎమ్మెల్యే ఇంటూరి కలిశారు.

## టీజీ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు



**కందుకూరు పెన్ పవర్, మే 16**

మాజీ రాజ్యసభ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు, వాసవి సత్ర సముదాయాల గౌరవ అధ్యక్షులు, ఆర్యవైశ్య పెద్ద టీజీ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో టీజీ వెంకటేష్ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ శ్రీ అంకమ్మ తల్లి అనుగ్రహంతో టి జి వెంకటేష్ ఆయురారోగ్యాలతో, సమాజానికి,మరిన్ని సేవలందిస్తూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కేశవరావు ఆకాంక్షించారు.

## బుర్రాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు







**కందుకూరు పెన్ పవర్, మే 16**

మాజీ శాసనసభ్యులు, మాజీ టీటీడీ సభ్యులు, మాజీ ప్రకాశం జిల్లా వైకాపా అధ్యక్షులు, కందుకూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కు శుక్రవారం పట్టణ వైకాపా కార్యాలయంలో పలువురు నాయకులు శాలువాలతో సత్కరించి, బొకేలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు ప్రత్యక్షంగా పరోక్షంగా తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు నాయకులు కార్యకర్తలు చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరువనని అన్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నాయకులు తోకల కొండయ్య, ఈదర రమేష్, అప్పనబోయిన రాజేష్, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, పోతురాజు, గంగిరెడ్డి, యడ్ల మాధవరెడ్డి, తల్లపనేని గోపి తదితరులు ఉన్నారు.

# గోదావరి ప్రజల గుండె చప్పుడు...

# “సర్ ఆర్థర్ కాటన్” స్వరూపరెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మే 16**

మనిషి ఎక్కడి వాడు అన్నది కాదు. అందరివాడుగా తరతరాలు మనుషుల గుండెల్లో కొలువు తీరాలంటే ఏమి చేయాలో చేసి చూపిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ అని జనవిజ్ఞానవేధిక రాష్ట్రనాయకులు పి .స్వరూపరెడ్డి పేర్కొన్నారు. ధవళేశ్వరం బ్యారేజ్ నిర్మించి 150 ఏళ్లు గడిచిన గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో కాటన్ దొర ఇంకా చిరంజీవిగా ఉన్నారంటే ఆయన కృషి ఎలాంటిదో అర్థమవుతుందని. నేడే సర్ ఆర్థర్ కాటన్ జయంతి యని పేరొకన్నారు. శుక్రవారం ఆయన జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో స్వరూపరెడ్డి పాల్గొని మాట్లాడారు. బ్రిటిష్ వారు భారత దేశాన్ని దోచుకున్నప్పటికీ,కొందరు బ్రిటిష్ అధికారులు మాత్రం భారతీయుల క్షేమం కోరుకున్నారని.వారిలో కాటన్ మహాశయుడు ఒకరని పేర్కొన్నారు. నేడు ఉభయగోదావరి జిల్లాల్లో పంటలుబాగాపండటానికి,కరువు పరిస్థితులు లేకుండా ఉండటానికి, గోదావరిని ప్రజావసరాలు తీర్చే నదిగా మార్చటానికి మూలపురుషుడు సర్ ఆర్థర్ కాటన్ అన్నారు. ఆయన కేవలం గోదావరి ప్రజలకే గాక అన్నదాతగా భారతీయులకు చిరస్మరణీయుడన్నారు. గోదావరి డెల్టా 1831-32 లో అతివృష్టి, తుఫానులకు లోనయ్యిందని. 1833లో అనావృష్టి వలన కలిగిన కరువు వలన 2లక్షల ప్రజలు తుడుచుపెట్టుకు పోయారని. అలాగే 1839 లో ఉప్పెన ,కరువు మరింతమందిని పొట్టనపెట్టుకొందన్నారు.1852లో కాటన్ దొర గోదావరిపై నిర్మించిన ఆనకట్ట, ఉభయ గోదావరి జిల్లాలలోని రైతుల, ప్రజల ఆర్థిక , జీవన గతులను మార్చివేసిందన్నారు. తమపాలిట దుఃఖదాయినిగా ఉన్న గోదావరిని, ప్రాణహితగా మార్చిన భగీరథుడుగా ఈరెండుజిల్లాల ప్రజలగుండెల్లో నిలచిపోయాడని స్వరూపరెడ్డి పేర్కొన్నారు. 1831లో అతివృష్టి,1832లో తుఫాను వచ్చి అల్లకల్లోలం చేయగా 1833లో గుంటూరు కరువు వచ్చి ప్రజల్ని మాడ్చేసిందని. ఆ కరువులో తాళలేక గోదావరి- ప్రజల్లో చాలామంది మూటాముల్లె కట్టుకొని దక్షిణాదికి తరలివెళ్ళారని. ఉన్నవారు లేనివారినే తరతమ భేదం లేకుండా సాగిన ఈ ప్రయాణాల్లో జిల్లా మొత్తం మీద ప్రతి నలుగురిలో ఒక్కరు గతించారన్నారు. ఎంత దారుణమైన కరువంటే ఆడపిల్లల్ని కొందరు హైదరాబాద్ కు అమ్ముకున్నారని. ఊళ్లోగుండా ధాన్యం పోవాలంటే పోలీస్ బందోబస్తుతో తప్ప సాధ్యమయ్యేది కాదని. ప్రభుత్వం ఏదో పేరుకి చెరువులు త్రవించే పనులు చేయించినా అవి అంతగా ఉపకరించలేదన్నారు. రోడ్లన్నీ శ్మశానాలుగా మారిన నాటి దృశ్యాలు బ్రిటిష్ చరిత్రకారులు సైతం ప్రస్తావించక తప్పలేదని.ఈ కరువునుండి కొంచెం తేరుకునేసరికి 1839లో మళ్ళీ పెనుతుఫాను వచ్చి దెబ్బతీసిందని తెలిపారు. గోదావరి ప్రాంతంలో నాడు ప్రత్తి విరివిగా పండించేవారని. మిల్లులు స్థాపించారు కాని యింతకంటే చౌకగా బట్టలు ఉత్పత్తిచేసే పద్ధతుల్ని బ్రిటిష్ వారు కనుగొన్నందున యిక్కడ మిల్లులు మూతపడ్డాయన్నారు. దీనితో ప్రత్తి జీవనాధారంగా కూడా పోయిందని. అంతవరకు మిల్లులపై ఆధారపడేవారు కూడా భూముల్ని అమ్ముకోవాల్సి వచ్చిందన్నారు. భూముల ఫలసాయం దైవాధీనంగా ఉన్నదని. జిల్లాలో ప్రభుత్వాదాయం కూడా క్షీణించిందన్నారు. ప్రజలు క్షీణించారు. 1821 జనాభా లెక్కల ప్రకారం జిల్లా జనాభా 7,38,308 అయితే, రెండు దశాబ్దాల తరువాత 1841 లెక్కల ప్రకారం 5,61,041 అని తేలిందన్నారు. దీన్ని బట్టి కరువుల బారికి ఎందరు గురైనారో వూహించవచ్చు నన్నారు.

గ్రామాల్లో అమరకపు వ్యవసాయ పద్ధతి ననుసరించి, భూమి అంతా ఎవరో ఒక పెద్దమనిషి స్వీకరించి, కౌళ్ళకిచ్చి శిస్తు వసూలు గావించి ప్రభుత్వానికి యిస్తుండేవారన్నారు. కరువులవల్ల ఈ విధానానికి ఎవరూ ముందుకురాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ పరిస్థితిని పరిశీలించమని మద్రాసునుండి మౌంట్ మోరి అనే అతన్ని పంపించారని. నన్ను కాదని ఎవరినో పంపిస్తారా అని నాటి బ్రిటిష్ కలెక్టర్ కినుక వహించి అతనికి సహకరించలేదన్నారు. అయినా మౌంట్ మోరి పరిస్థితి చూచి ప్రభుత్వానికి నివేదించాడన్నారు. ఇది 1844 నాటి గాధ.అయితే ప్రభుత్వం కళ్ళు తెరిచిందని. కరువు నివారణకై ఏం చేయాలో ఆలోచించసాగిందన్నారు. అట్లాంటి దారుణ పరిస్థితిలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ప్రాంతానికి వచ్చాడని. అతను అప్పటికే కావేరి నదిని మళ్ళించి తంజావూరు ప్రజలకు సేవలు చేసి ఉన్నాడని. అనారోగ్య కారణంగా విశాఖపట్టణంలో చర్చి నిర్మాణం వంటి తేలిక పనులు చేస్తున్నాడన్నారు. ప్రభుత్వ కోరికపై గోదావరినది ప్రాంతమంతా సర్వే చేశాడని. సుదీర్ఘమైన నివేదిక సిద్ధం చేశాడన్నారు, ఘాటైన మాటలతో ప్రభుత్వాన్ని ఎత్తిపొడిచాడని. సైన్సు, నాగరికత వున్నదనుకొనే బ్రిటిష్ వారు పరిపాలిస్తూ కూడా ప్రజల్ని ఈ విధంగా ఉంచడం, నీటిని సద్వినియోగం చేసుకునేటందుకు తోడ్పడకపోవడం గర్హనీయ మన్నాడు. అప్పటికీ 40 సంవత్సరాలుగా బ్రిటిష్ వారు గోదావరి ప్రజల సంకటస్థితిని చూస్తూ మిన్నకుండడం క్షంతవ్యం కాదన్నాడని. గోదావరి ప్రాంతమంతా చెరకు పండిస్తే ఎగుమతులు పెరుగుతాయనీ, ప్రజల ఆదాయం ప్రభుత్వాదాయం పెరిగి ఉభయ కుశలోపరిగా ఉండొచ్చన్నాడు. 1845 ఏప్రిల్ 17న తన నివేదిక ప్రభుత్వానికి సమర్పించాడు. తదనుగుణంగా గోదావరికి ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించడం ముఖ్యం. వరదల బారినుండి పంటల్ని కాపాడటానికి కరకట్టలు వేయటం, పంటలకు ప్రయాణాలకు తోడ్పడే కాలువలు త్రవ్వటం, మురుకినీటిపారుదల సౌకర్యాలు అమర్చటం, ధాన్యం రవాణా దృష్ట్యా అవసరమైన రోడ్లు, బ్రిడ్జీలు నిర్మించటం తక్షణ కర్తవ్యాలన్నారు. దీనివలన ఎంత ఖర్చు అయ్యేదీ, ఏ విధంగా ఆదాయం వచ్చేదీ అంచనా వేసి చూపాడు. మొత్తం ఖర్చు 1,20,000 పౌండ్లు కాగా, ఒక్క ఆనకట్ట వరకూ 45,575 పౌండ్లు అవుతుందన్నాడని పేర్కొన్నారు, నాటి పౌండు





విలువ పది రూపాయలు. కాటన్ నివేదికను ఇండియాలోనూ, ఇంగ్లండులోనూ క్షుణ్ణంగా పరిశీలించారు. ఎట్లాగైతేనేమి అతని పథకాన్ని ఆమోదించారని తెలిపారు. గోదావరిపై ధవళేశ్వరం వద్ద ఆనకట్ట పని 1847లో ప్రారంభమైందని. కాటన్ ఛీఫ్ ఇంజనీరుగా పనిచేపట్టి, ధవళేశ్వరం వద్ద యిల్లు వేసుకొని నిర్విరామ కృషి చేశాడన్నారు. పనివారంతా అతన్ని “సన్యాసి” అనేవారని. నిష్కామకర్మగా అతను చేస్తున్న పనినిబట్టి వారట్లా పిలిచేవారన్నారు. 1847లో ఆనకట్ట ప్రారంభించినది మెదలు 1850 వరకూ 30,54,413 మంది కార్మికులు అక్కడ పనిచేశారని. రోజుకు సగటున 2500 నుండి 3500 మంది కూలీలు ఉండేవారన్నారు. ఆనకట్ట నిర్మాణం ప్రారంభించినది మొదలు కాటన్ కు ప్రభుత్వ తోడ్పాటు అంత ఉత్సాహకరంగా లేదని. సర్వేకుగాను ఒక వెయ్యి పౌండ్లు యిచ్చారని. తొలుత ఆరుగురు ఆఫీసర్లనడిగితే ముగ్గురినే యిచ్చి సరిపెట్టు కొమ్మన్నారన్నారు. అదీ అనుభవంలేని వారిని పంపించారని. కాటన్ మెదటినుండీ ఒక వాదన చేస్తూ వచ్చాడు ఇక్కడ కూలీలచేత పని త్వరగా చేయించవచ్చు, సంవత్సరానికి ఆరు మాసాలు నిర్విఘ్నంగా ఆనకట్టపని సాగించవచ్చు. ఆనకట్టతో పాటు వెన్వెంటనే కాలువల త్రవ్వకం సాగితే గాని,ప్రజలకు ఉపయోగం జరగదని. రైళ్ళపై డబ్బు తగలేసే కంటే, నీటివనరులపై ఆ డబ్బు వినియోగిస్తే అటు రవాణాకు యిటు భూమి అభివృద్ధికీ ఉపయోగపడుతుందని కనుక ఒక లక్ష పౌండ్ల చొప్పున ఐదేళ్ళపాటు వరుస డబ్బు మంజూరు చేస్తే పనంతా పూర్తి అవుతుందని ప్రభుత్వం తెలిపారన్నారు. ఫలితం ఆశాజనకంగా వుంటుందని, అంటే ప్రభుత్వం పెడచెవిని బెట్టిందని.ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం నుంచి పెద్దగా సహకారం లేకపోయినప్పటికీ ఆర్థర్ కాటన్ మాత్రం పట్టుదలతో ఆనకట్ట పని పూర్తి చేశారు. అప్పుడే ఒక ఏడాది ప్రాయంలో కుమార్తె చనిపోయిందని. ఇంట్లోకి ఎప్పుడూ పాములు వస్తుండేవి. గుట్టలు ప్రేల్చుతుంటే రాళ్ళు యింటి మీద పడుతుండేవి. ఆరోగ్యం అంతంతమాత్రంగాగల కాటన్ ఎండలకి తట్టుకోలేక పోయాడు. ఎండదెబ్బ అతన్ని మంచాన పడేసిందన్నారు. సెలవుబెట్టి, బాధతో కొన్నాళ్ళు ఆస్ట్రేలియా వెళ్ళి విశ్రాంతి తీసుకున్నాడని. తాను వెడుతూ ఓర్ అనే సమర్ధుడైన ఇంజనీరుకు పని అప్పగించి వెళ్ళాడన్నారు.మొత్తానికి 1854లో అనకట్టకు ఒక రూపు వచ్చిందని.

1852లో నరసాపూర్, అత్తిలి కాలువ త్రవ్వగా ఆ ఒక్క కాలువక్రిందే, 13 వేల ఎకరాలు అదనంగా సాగులోకి వచ్చిందన్నారు.

1860లో కాటన్ రిటైర్ అయ్యాడు. 1859లో జిల్లా పరిపాలనలో మార్పులు జరిగాయని. రాజమండ్రి జిల్లా కోస్తా గోదావరి జిల్లాగా మారిందని.1857 సిపాయి తిరుగుబాటు సమయంలో విధ్వంసకచర్యలు జరుగుతాయని, ఆనకట్టలు పాడుచేస్తారని భావించారు కాని దక్షిణాదిన సిపాయి తిరుగుబాటు ప్రభావం లేకుండాపోయిందన్నారు. కాటన్ ఇంగ్లండు వెళ్ళిపోయాడని. కథ యింతటితో ముగియాల్సింది. అప్పుడు సుఖాంతంగా ఉండేదని. అట్లా జరగలేదన్నారు. కాటన్ మొదటినుండీ ఒక వాదన చేస్తూ వచ్చాడు. భారతదేశానికి రైళ్ల కంటె కాలువల వలన ఎక్కువ ఉపయోగం ఉంటుందని ,కాలువలు పంటలకూ,ప్రయాణాలకూ పనికొస్తాయని వాదించేవాడన్నారు. ఈ వాదనను వ్యతిరేకించేవారంతా ఇంగ్లండులో కాటన్ పై చర్చ లేవనెత్తారని. ఇండియాలో కాటన్ చేసిన పనులు సత్ఫలితాల నివ్వలేదని, దండుగ మారివనీ, కనుక విచారణ జరగాలన్నారని. అక్కడ కామన్స్ సభలో చర్చ జరిగిందన్నారు. ఫలితంగా కాటన్ పనులపై విచారణకు సెలక్టు కమిటీ నియమించారని. 1878లో లార్డ్ జార్జి హేమిల్టన్ అధ్యక్షతన ఏర్పడిన యీ సంఘం 900 పై చిలుకు ప్రశ్నలు వేసి, కాటన్ ను పరీక్షించారన్నారు. సర్ జార్జి కాంప్ బెల్ వంటివారు కాటన్ వ్యతిరేకత బాగా చూపారని. ఐనా నాడు కామన్స్ సభలో జరిగిన చర్చలకు పత్రికలలో జరిగిన వాదోపవాదలకు సెలక్టు కమిటీ ప్రశ్నలకు సమాధానం చెప్పి రాణించగలిగాడన్నారు కాటన్. కాటన్ తాను చేసిన పనిలో నమ్మకం ఉంచటమేగాక, ఫలితాలను ప్రత్యక్షంగా చూపగలగటమే కాటన్ ధైర్యానికి ఆస్కారమయిందన్నారు

రైలుమార్గాలు వేసిన తరువాత వచ్చిన ఫలితాలనూ కాలువల వలన వచ్చిన వాటిని పోల్చి బాగోగులు చూపారని.

“ గోదావరి డెల్టా పితామహుడు”గా

దేశీయుల ఆదరాభిమానాలకు కాటన్ పాత్రుడయ్యాడన్నారు .

కాటన్ ఆనకట్ట నిర్మాణపు పనులలో దేశీయులపై ఉంచిన నమ్మకం,వారిచే పనిచేయించుకున్న తీరు కడు ప్రశంసనీయం అన్నారు.

పల్లకి ఎక్కిన ప్రభువులాగాక, తానూ ఒక కూలీగా అందరితో కలసి కష్టించిన ఫలితంగా ఆయనకు మంచి ఆదరణ లభించిందని. నిర్మాణపు పనులకు వీణం వీరన్నవంటి ఓవర్సీర్లు కాటన్ కు లభించారన్నారు. వీరన్న తరువాత సబ్-ఇంజనీరుగా పైకివచ్చాడని. రాయ్ బహదూర్ బిరుదు పొందాడన్నారు. కాటన్ కు సహకరించి పనులు జరగటానికి తోడ్పడ్డాడు.

గోదావరి ఆనకట్ట నిర్మాణంలో సర్అర్థర్ కాటన్కు చేదోడు వాదోడుగా ఉండి, పదివేల మంది కూలీలను సమీకరించి వారికి, పనిలో శిక్షణనిచ్చి సక్రమంగా వేతనాలిస్తూ ఆదివారం జీతంతో కూడిన సెలవునిచ్చి పనిచేయించిన వీణం వీరన్న నిండు గోదావరికి నిలువెత్తు సేవకుడన్నారు.ఈయన బెంగాల్లో ఇంజినీరింగ్ పూర్తిచేసి,1840 నాటికి రాజమండ్రికి వచ్చి నీటిపారుదల శాఖలో ఉద్యోగిగా చేరారని. నాలుగేళ్లకు అంటే... 1844వ సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన కాటన్దొరకు సహాయంగా వీరన్నను నియమించారని.1847లో ఆనకట్ట నిర్మాణం మొదలయిందని. నాటికి వీరన్న వయసు 53 ఏళ్లు.ఆనకట్ట నిర్మాణానికి పని చేయడానికి గోదావరి జిల్లాల నుంచి శ్రామికులు ముందుకు రాలేదని. ఆ పరిస్థితుల్లో వీరన్న ఒడిస్సా, బెంగాల్ రాష్ట్రాల నుంచి వందలాదిమందిని తీసుకువచ్చి మంచి వేతనంతో పని చేయించారన్నారు. శ్రామికులందరికీ తాత్కాలిక నివాసాలు ఏర్పరచి, కనీస వసతులు కల్పించి, వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చారని. పదివేల మందితో ఐదేళ్లపాటు సాగిన నిర్మాణంలో ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోకుండా నిర్మాణం పూర్తి అయిందంటే అడుగడుగునా ఆయన ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నారో తెలుస్తుందన్నారు.

నిర్మాణం జరుగుతున్నప్పుడు మధ్యలో కాటన్ దొర అనారోగ్యం కారణంగా లండన్, ఆస్ట్రేలియా లకు వెళ్లినప్పుడు ఆనకట్ట నిర్మాణానికి ఎటువంటి అంతరాయం కలగనివ్వకుండా సమర్థవంతంగా పనిచేయించారు వీరన్న.యని తెలిపారు

1852 మార్చి 31వ తేదీకి నిర్మాణం పూర్తయిందని. విక్టోరియా రాణికి నివేదిక పంపిన తన డైరీలో కాటన్ “..వీరన్న అనే మంచివ్యక్తి నాకు లభించకపోయి ఉంటే నేను అనుకున్నట్లుగా ఇంత వేగంగా ఆనకట్ట పూర్తిచేయలేక పోయే వాడిని పేర్కొన్నారని. వారికి నేను జన్మతః రుణపడి ఉంటాను..” సర్ అర్థర్ కాటన్ తన డైరీలో వీరన్నను ప్రశంసిస్తూ రాసుకున్నారన్నారు.

వీరన్న శ్రమకు ప్రతిఫలంగా ‘మెర్నిపాడు’ గ్రామ శిస్తును ఆయనకు, ఆయన తర్వాత వారసులకు అందేటట్లు ఈస్టిండియా ఆదేశాలు జారీ చేసిందన్నారు. 1860లలో మద్రాసు ప్రెసిడెన్సీ కాటన్దొరతోపాటు వీరన్నను కూడా ‘రాయ్బహదూర్’ బిరుదుతో గౌరవించిందన్నారు. ఇది రాజబహదూర్కంటే పెద్ద పురస్కారం అన్నారు. వీరన్నకు గోదావరి ఆనకట్ట అంటే ఎంత మమకారం అంటే... ఆనకట్ట నిర్మాణం పూర్తయిన తర్వాత పదిహేనేళ్ల వరకు ఆయన గోదావరి హెడ్లాక్ వద్ద క్వార్టర్స్లోనే ఎక్కువ సమయం గడిపేవారన్నారు.

అధికశ్రమ, ఎండల తాకిడితో పచ్చకామెర్ల వ్యాధి బారిన పడి ఆయన 1867 అక్టోబర్ 12వ తేదీన మరణించారని. ఆయన అంతిమ కోరిక మేరకు నేటి ధవళేశ్వరం హెడ్లాక్ ప్రాంతంలోనే దహన సంస్కారాలు నిర్వహించారన్నారు. ఆయన అంతిమ సంస్కారం నిర్వహించిన చోట రాతి గోడకు ఆయన పేరును ఇంగ్లీష్లో చెక్కి గౌరవించిందని బ్రిటిష్ ప్రభుత్వం. పిల్లల పాఠ్య పుస్తకాల్లో గోదావరి ఆనకట్ట - సర్ అర్థర్ కాటన్ పాఠంలో వీణెం వీరన్నను కూడా ప్రస్తావించడం ఎంతైనా అవశ్యం. కాటన్ పేరుతో ‘కాటన్ పేట’ ఉన్నట్లే, వీరన్న నివసించిన వీధికి ‘వీరన్న వీధి’ అని నామకరణం చేస్తే వీరన్నను సముచితంగా గౌరవించినట్లవుతుందాని.

నాటి గోదావరి జిల్లా అసోసియేషన్ వారు కాటన్ కు “గోదావరి డెల్టా పితామహు”డని నామకరణం చేశారన్నారు. ఆయన పేరిట ఒక టౌన్ హాలు నిర్మించి తమ కృతజ్ఞత చూపారని. రిటైర్ అయిన తరువాత 1863లో మరొక్కసారి కాటన్ ఇండియా వచ్చి వెళ్ళాడని.1803మే 15న జన్మించిన కాటన్ 1899 జులై 24న చనిపోయాడన్నారు. భారతదేశ బంధువుగా చిరస్మరణీయుడైన కాటన్, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా గోదావరివాసులకు బంగారుపంటల్ని యిచ్చిన వ్యక్తిగా చరిత్రకెక్కాడన్నారు. ప్రజల దీనావస్థ కళ్ళారా చూచి, తెలుపు నలుపు అనే రంగు బేధం లేకుండా, మానవతాదృక్పథంతొ ఆచరణకు ఉపక్రమించిన మానవతావాది కాటన్. అందుకనే ఆయన నాటికీ, నేటికీఆదర్శప్రాయుడని.ప్రతిఫలం ఆశించకుండా మంచి చేస్తే ఏ ప్రాంతం వారినైనా ప్రజలు గుర్తు పెట్టుకుంటారని అనడానికి కాటన్ జీవితమే గొప్ప ఉదాహరణ అన్నారు.

## కిషోరి వికాసం పై అవగాహన కార్యక్రమం



కందుకూరు పెన్ పవర్, మే16

మండల పరిధిలోని మోపాడు, పలుకూరు గ్రామాలలో కిషోరి వికాసం పై అవగాహన కార్యక్రమాలు అంగన్వాడీ సెంటర్ లో సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రభావతి, వరల్డ్ విజన్ మేనేజర్ , మోపాడు గ్రామ మహిళా పోలీస్ ఏ.శ్రీలత, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు. బాలికల అభివృద్ధి ఆరోగ్యం విద్య తదితర అంశాల పై చర్చించారు.చైల్డ్ మ్యారేజ్ గురించి బాలికలకు వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం తో బాలికలకు రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి సూపర్వైజర్ ప్రభావతి వివరించారు. కిశోర బాలికలు, వారి తల్లిదండ్రులు తెలుసుకొనిపాటిం చవలసిందిగా



## నేడు విద్యుత్ అంతరాయం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 16**

ట్రీ కటింగ్ కారణం వలన కొత్తపట్నం బస్-స్టాండ్, తూర్పు క్రిస్టియన్ పాలెం, రంగుతోట, మరాటిపాలెం, ఆనంద రావు రోడ్, పాత మార్కెట్, గానుగపాలెం, నీలాయపాలెం, ట్రంక్ రోడ్ తదితర ప్రాంతాలలో శనివారం ఉదయం 6:30 గం నుండి 10 గం వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగ రావు ఒక ప్రకటన లో తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

ఐదు బైకులు స్వాధీనం



**జగ్గంపేట, పెన్ పవర్, మే 16:** మోటారు సైకిళ్ల చోరీకి పాల్పడుతున్న దొంగను శుక్రవారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు. ఇటీవల బైక్ దొంగతనాలపై జగ్గంపేట పోలీసులు పూర్తిస్థాయి నిఘా పెట్టారు. దీనిలో భాగంగా గంగవరం మండలం రామదేవపురం గ్రామానికి చెందిన ఎస్.రామకృష్ణ అనే యువకుడు బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడని గుర్తించి అతన్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఐదు మోటారు సైకిళ్ళు స్వాధీన పరుచుకున్నారు. ముద్దాయిని పెద్దాపురం కోర్టులో ప్రవేశపెట్టగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. జగ్గంపేటలో అనుమానిత ప్రాంతాలపై ఎప్పటికప్పుడు డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామని, రాత్రి సమయాల్లో పోలీసు గస్తీ ముమ్మరం చేశామని, ముఖ్య కూడళ్లతోపాటు ప్రతిచోట సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు ఆటోల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, మే 16:** జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ఎన్. పూజ, డాక్టర్ మురళీ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం నిర్వహించారు. వైద్య సిబ్బందితో కలిసి రాజపూడి గ్రామంలో భారీ ర్యాలీ చేపట్టారు. రాజపూడి కూడలిలో మానవహారం నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. పరిశీలించండి - శుభ్రం చేయండి - మూతలు పెట్టండి అనే నినాదంతో అవగాహన కల్పించారు.

# సొసైటీ అధికారులపై చర్యలు తీసుకోండి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మే 1:**జీలుగుమిల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బ్యాంకులలో రుణాలు పొంది మరణించిన వారిపై ఉన్న అప్పును రద్దుచేస్తూ దీర్ఘకాలిక బకాయిలు కలిగి ఉన్న రైతులకు ఓటీఎస్ విధానంలో చెల్లింపులు చేపట్టాలని రైతులు, అఖిలపక్షం నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల జీలుగుమిల్లి సొసైటీ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన రైతులు పై బహిరంగ ప్రకటన చేపట్టడంపై రైతులు రైతు సంఘాలు అఖిలపక్ష నాయకులు జిల్లా కలెక్టర్ కి, సహకార మంత్రి అచ్చం నాయుడుకు, స్థానిక శాసనసభ్యులు చిరి బాలరాజు కు రైతులు అందరూ ఏకతాటిగా ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొంటున్నారు. దీర్ఘకాలిక బకాయిలు వసూలు విషయంలో ఇప్పటివరకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు ఒకే కుటుంబానికి చెందిన మరణించి న వ్యక్తులను బ్రతికున్న రైతులను అల్లరి పాలు చేసేందుకు సహకార సంఘం అధికారులు పై చర్య తీసుకొనుటకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయటానికి ఈ ఇరువురు అధికారులు ప్రయత్నం చేశారని తేటతెల్లమవుతుందని ప్రభుత్వం ఏ రైతుని ఇబ్బంది పెట్టొద్దని రాష్ట్రస్థాయిలో డీసీఓలకి, డిసిసిబి ఆదేశాలు జారీ చేసినట్లు రైతులు గుర్తు చేస్తున్నారు. కానీ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా జీలుగుమిల్లి సొసైటీ అధికారుల అత్యుత్సాహం చర్యలపై నిరసన వ్యక్తం చేయాలని రైతులు పిలుపునిస్తున్నారు. రాష్ట్రంలోనే బ్యాంకులు ఓ టి ఎస్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో రైతులు రుణాలు చెల్లించి ప్రశాంతంగా ఉన్నారని, కానీ కోఆపరేటివ్ సొసైటీలో ఓటిఎస్ విధానం అమలు చేయకపోవడంతో తీసుకున్న రుణాలు అన్ని మొండిబకాయలగా మిగిలిపోతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. రైతు చనిపోయిన వ్యక్తికి కుటుంబానికి మొండి బకాయిగా ఉన్న రైతు కుటుంబానికి రైట్ ఆఫ్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కి జిల్లా కలెక్టర్ పరిధిలోకి డిసిఓ పరిధిలో నిర్ణయాలు తీసుకుంటే మంచిదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రైతులను అల్లరి చేసేందుకు అచ్యుత్సాహం చూపిన స్థానిక అధికారులు పై చర్య తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు .

# ఏలేశ్వరంలో వరుపుల రాజా మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 16:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వరుపుల రాజా మెమోరియల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ప్రకటించారు. మే 18 ఆదివారం సాయంత్రం 4గం. నుంచి మొదలుకానున్న వరపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనదలిచే క్రికెట్ టీములు నేరుగా లేదా ఫోన్ ద్వారా జె.పి:6303655589, ఫణి: 9542432403, దుర్గ: 9014391345 నంబర్లలో సంప్రదించవలసినదిగా నిర్వాహకులు తెలిపారు.

# సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నదానం





**జగ్గంపేట, పెన్ పవర్, మే 16:** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద కొలువై ఉన్న శ్రీ సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏట వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజులు ఉత్సవాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఆలయ కమిటీ సభ్యులు ముమ్మిడివరపు లలిత బాబులు తెలిపారు. ఈ ఆలయం వద్ద పౌర్ణమి సందర్భంగా ఇప్పటి వరకు 55 పౌర్ణమిలు దిగ్విజయం గా పూర్తి చేసాము. గత 7 సంవత్సరాల నుంచి ఈ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ల ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సింధూర్ విజయ యాత్రకు తరలి వెళ్లిన ప్రత్తిపాడు బిజెపి శ్రేణులు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 16:** ఉగ్రవాదులు పహల్గాంలో పర్యాటకులపై జరిపిన క్రూరమైన దాడి కి ప్రతిగా భారత్ ప్రభుత్వం చేపట్టిన సింధూర్ పేరుతో ఉగ్ర మూకలను తుద ముట్టించి విజయం సాధించిన నేపథ్యంలో కాకినాడ లో శుక్రవారం తిరంగా ర్యాలీ చేపట్టారు. సింధూర విజయోత్సవానికి మద్దతుగా భారతదేశం అంతటా భారత ప్రధాని నరేంద్రమోడీ యుద్ధ నీతికి, త్రివిధ దళాల సైనికుల ధైర్య, సాహసాలకు తిరంగ్ యాత్ర జరపాలని బీజేపీ జాతీయ పార్టీ ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి,కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు సారథ్యం లో శుక్రవారం కాకినాడ టుటౌన్ సెంటర్ నుండి సింధూర విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీలో ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి, శంఖవరం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల నుండి బిజెపి నాయకులు తరలి వెళ్లి సింధూర్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ (ప్రత్తిపాడు ఇంచార్జ్) మట్టా గంగరాజు , జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు, ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ నాయకుడు పైలా సుభాష్ చంద్రబోస్, ఏలేశ్వరం మండల అధ్యక్షులు పైలా అయ్యప్ప , ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్, రౌతులపూడి మండల అధ్యక్షులు లౌడ్ శ్రీను , ప్రతిపాడు మండల అధ్యక్షులు ఊట వీరబాబు, ఏలేశ్వరం మండల బీజేపీ ఎస్ సి సెల్ నాయకులు థామస్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.

# శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ లో మెడిసిన్ బుక్స్ పంపిణీ



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 16:**శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్ నందు తాళ్లపూడి మండల కెమిస్ట్రీ, డ్రగ్గిస్టులకు హెచ్, హెచ్1, ఎన్ఆర్ఎక్స్ మందుల వినియోగం గురించి ది ఈస్ట్ గోదావరి డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పిండి గణపతి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పిండి గణపతి మాట్లాడుతూ శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ యాజమాన్యం డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ని ప్రోత్సహించినందుకు అభినందించారు. శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్ యాజమాన్యం పెన్నాడ నరసింహామూర్తి మాట్లాడుతూ హాస్పిటల్ నందు ఈసీజీ, డిజిటల్ ఎక్స్ రే, ఆధునిక ఐసియు, ఆధునిక ఆపరేషన్ థియేటర్ వంటి హాస్పిటల్ యొక్క సదుపాయాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బాబురావు, ట్రెజరర్ గిరధర్, శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్ యాజమాన్యం, పెన్నాడ నరసింహామూర్తి, తాళ్లపూడి మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**ఆలమూరు, పెన్ పవర్,మే16:**మండలంలోని జొన్నాడ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.శుక్రవారం గ్రామానికి చెందిన తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) జన్మదినోత్సవం సందర్భంగా ఆయన మిత్రుడు గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) తన సొంత నిధులతో సుమారు 80 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. అలాగే శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) జన్మదినోత్సవాలు సందర్భంగా వేసవికాలం చివర వరకు ఈ మజ్జిగ ప్యాకెట్లు కూలీలకు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేసవికాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ మజ్జిగ ప్యాకెట్లను కూలీలకు అందించడం జరిగిందని అన్నారు. ఈ మేరకు ఉపాధి హామీ కూలీలు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబీ)ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భావన శ్రీనివాస్, వీరి సందీప్, పట్టేం వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినెలా మూడోవ శనివారం స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం

**-జేసి ఎస్.చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మే 16:**
వేసవి దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రతి రహదారి మార్గంలో, పల్లెల్లో, ప్రధాన కూడళ్లలో త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జేసి ఛాంబర్ లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణపై జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామ మూర్తితో సమన్వయ శాఖల అధికారులతో, జిల్లా డివిజన్, మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని, ఇందు కోసం ప్రజలకి ఎక్కడికక్కడ చల్లని త్రాగునీటి సరఫరా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు.
శనివారం ముఖ్య కూడళ్లలో, సచివాలయాల పరిధిలో ఆయా ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా షెడ్స్, త్రాగునీరు, మెడికల్ శిబిరాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పశుపక్ష్యాదుల కోసం నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలన్నారు. డ్వామా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 202 పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే నేపథ్యంలో వృద్ధులు, చిన్నారుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, అందులో భాగంగా ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు ఆదేశించారు.
వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని జేసి చిన్న రాముడు పేర్కొన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో, చెట్లు వద్ద అటువంటి సమయంలో ఉండకూడదని తెలిపారు. రెండు మూడు చోట్ల పిడుగులు పడిన సందర్భంలో మరణాలు సంభవించడం దురదృష్టకరమన్నారు. పిడుగులు పడిన సమయంలో చెట్ల వద్ద, కరెంట్ స్తంభాల వద్ద ఉండడం అత్యంత ప్రమాదకరమన్నారు. మే నెలలో జరుపుకుంటున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం, నీరు-మీరు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకుని వెళ్లడంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. మండల, గ్రామ ప్రధాన పంచాయతీలలో ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు.



# పిడుగుపాటుకు ఐదు మూగజీవాలు బలి

- 3 లక్షల రూపాయలు నష్టం





**వై రామవరం,పెన్ పవర్, మే 16:** గురువారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి చెట్టు కింద ఉన్న ఐదు మూగజీవాలు పిడుగు పడడంతో బలయ్యాయని కే. ఎర్రగొండ సర్పంచ్ వెదుళ్ళ సత్తిబాబు తెలిపారు.

ఆయన తెలిపిన వివరాలు ప్రకారం గురువారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భారీ వర్షంతో పాటు పిడుగులు పడ్డాయని తెలిపారు. వర్షానికి మామిడి చెట్టు కింద చేరిన పశువుల పై పిడుగు పడటంతో అక్కడికక్కడే 5 పశువులుమరణించాయని అన్నారు. రేగడి పాలెం గ్రామానికి చెందిన వెదుళ్ళ చంద్రారెడ్డి వి రెండు, వెదుళ్ళ బుల్లబ్బాయి రెడ్డి ది ఒకటి, రాకోట వెంకటరెడ్డి ఒకటి, వెదుళ్ళ లచ్చిరెడ్డి ఒకటి మరణించాయన్నారు. మరణించిన వాటిలో నాలుగు ఎడ్లు ఉన్నాయని వీటి విలువ సుమారుగా మూడు లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు. అధికారులు స్పందించి పిడుగుపాటుకు మరణించిన పశువుల యజమానులకు నష్టపరిహారం ఇప్పించాలని సర్పంచ్ కోరుచున్నారు.

# మలేరియా నిర్మూలనకు శానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలి





**వై రామవరం,పెన్ పవర్, మే 16:** మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి గ్రామంలో విధిగా శానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీవో కే బాపన్న దొర పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించారు.

శుక్రవారం మండలంలోని ఎర్రం రెడ్డిపాలెం, నువ్వు గండిపాలెం, పుట్టపల్లి గ్రామాలలో పర్యటించడం జరిగింది అని తెలిపారు. కే.ఎర్రగొండ,కోట పంచాయతీలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. సచివాలయం సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని, సెలవు పై వెళ్లే టట్లు అయితే ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. మంచి నీటి ట్యాంకులను శుభ్రపరచాలని, మలేరియా పై అవగాహన కల్పించాలన్నారు. కే ఎర్రగొండలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డును పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఇ మణికంఠ, మెడికల్ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే డెంగ్యూ నివారణ



**సీతానగరం, పెన్ పవర్, మే16:**సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏవీకే చైతన్య, డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో జాతీయ డెంగ్యూ దినోత్సవంకార్యక్ర మాన్ని పురస్కరించుకొని డెంగ్యూ నిర్మూలన గురించిఅవగాహన ర్యాలీ మరియు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రావడానికిఈడిస్ అనే దోమ కారణమని,ఈవ్యాధి ఒక మనిషి నుంచి ఒక మనిషికి దోమలు కుట్టడం వల్ల వ్యాపిస్తుందని డెంగ్యూ వ్యాధి సోకిన తర్వాత నిర్లక్ష్యం చేస్తే మరణం సంభవిస్తుందని కావున ప్రజలందరూ ఇంటి పరిసరాల్లో ఇంటి లోపల నీటి నిలవలు లేకుండా జాగ్రత్త పడాలని తద్వారా డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని ప్రతి ఒక్కరూ నిలవనీటిని పరిశీలించడం,శుభ్రం చేయడం,నీటి టొట్టి పైమూతపెట్టడం

చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం పి.హెచ్.సి. ఎం పి హెచ్ ఓ వై.ఎస్.రాయుడు, పి హెచ్ ఎన్ ఆది లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ కే. సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ స్వరూపా రాణి, , ఫార్మసీ ఆఫీసర్ నగేష్, ఎల్.టి శిల్ప సౌందర్య, హెల్త్ అసిస్టెంట్ సూర్యచంద్ర, ఏఎన్ఎంలు ఎస్కే. మునిషా, ఎస్కే. సలీమా, కృష్ణవేణి, విశాలాక్షి,సంధ్య, పిహెచ్సి ఓపి సిబ్బంది నాగమణి,మాధురి, ఆశకార్యకర్తలు ఎం. దేవి, కె. రాణి,లలిత, రవళి,విజయ మరియు ప్రజలు పాల్గొన్నారు,

## కౌలు రైతు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి

**సీతానగరం, పెన్ పవర్, మే16:**సీతానగరం మండలంలో ఉన్న కౌలు రైతులు గుర్తింపు కార్డుల కోసం సిసిఆర్సి కార్డులు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల తాసిల్దార్ శ్రీనివాస్ కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకునే రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్, ఫోటో తీసుకొని వాటి నకలను కాఫీలను తీసుకొని సంబంధించిన సచివాలయ విలేజ్ రెవెన్యూ అధికారి కి అందజేసినట్లయితే గుర్తింపు కార్డులు జారీ చేస్తారని తెలిపారు, అదే విధముగా అన్ని గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించి సిసిఆర్సికార్డ్ జారీ చేసి రైతులకు అందజేయాలని తాసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు,

## ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ నిర్మూలన సాధ్యం



**ఆలమూరు, పెన్ పవర్,మే16:**ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ పారిశుద్ధ్య చర్యలు పాటిస్తూ ప్రతి వారం ఆరోగ్య సిబ్బంది నిర్వహించే డ్రైడేకు సహకరించడం ద్వారా డెంగ్యూ మహమ్మారి నిర్మూలించవచ్చునని కొత్తపేట అదనపు జిల్లా వైద్యాధికారి ఎం.సుమలత అన్నారు. చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎన్,లక్ష్మీస్నేహ, డి.సాయికిషోర్, బి.అనంత రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని పీహెచ్సీ కార్యాలయాల ఆవరణతో పాటు ఆయా గ్రామ సచివాలయాల్లో శు క్రవారం జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం జరిగింది. ఈసందర్భంగా డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు, వైరస్ వ్యాప్తి నిరోధానికి తీసుకోవలసిన చర్యలను అధికారులు వివరించారు. దోమల కుట్టడం వల్ల వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం డెంగ్యూ మహమ్మారిని తరిమికొట్టాలని, దోమలపై దండయాత్ర చేద్దాం అంటూ నినాదాలు చేస్తూ వైద్యారోగ్య సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవివి.రాజా, బి.సూర్యనారాయణ, సూపర్వైజర్లు పి.శివప్రసాద్, ఎం,శ్రీనివాసరావు, పి.ఉమ, ఆర్,బాలామణి పాల్గొన్నారు.

## అమెరికాలో గ్రాడ్యుయేషన్ పొందిన సందీప్ రాజ్.



**ఆలమూరు, పెన్ పవర్,మే16:**ఆలమూరు మండలంలోని బడుగువానిలంక గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ కుమార్ తనయుడు సందీప్ రాజ్ అమెరికాలో చదువుకుంటూ గ్రాడ్యుయేషన్ పట్టాను పొందియున్నారు. ఆయన గత రెండు సంవత్సరాలుగా అమెరికాలోని సెయింట్ లూయిస్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ లో విద్యను అభ్యసిస్తూ ఈ పట్టాను పొందారు. ఇతర దేశాల్లో ఉంటూ ఉన్నత ప్రతిభను కనబరిచిన సందీప్ రాజును పలువురు అభినందిస్తూ,ఇటువంటి ఉన్నత శిఖరాలను మరెన్నో అధిరోహించాలని కోరారు.

# అనుమతి లేని తాగుడు అడ్డాగా మారుతున్న మద్యం దుకాణాలు

### చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు



**సీతానగరం, పెన్ పవర్, మే16:**సీతానగరం మండలంలోని రఘుదేవపురం సీతానగరం మూడు బొమ్మల సెంటర్ రోడ్డులో గల మద్యం దుకాణాల వద్ద అనుమతి లేకపోయినా మద్యం తాగుతున్నారు అనే విషయం నిజంగా ఆందోళన కలిగించే అంశం అనుమతి లేని తాగుడు అడ్డాగా మారుతున్న మద్యం దుకాణాలు ఎక్సైజ్ శాఖ కి నిమ్మకు నీరెత్తినట్టుందా? అనే సందేహం ఎక్కడ కూడా చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకి దారితీస్తుంది, సీతానగరం మండలంలోని మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఆదాయం కోసం లక్ష్యాలు నిర్దేశిస్తుంటే కొందరు మాత్రం చట్టాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు, మద్యం షాపుల ఆవరణలో మద్యం సేవించడానికి అనుమతి లేదు కానీ బహిరంగంగా నిబంధనలు ఉల్లంఘిస్తూ కొందరు అక్కడే మద్యం తాగుతున్నారు. ద దీనికి అడ్డు చెప్పేవారు కరువయ్యారు, ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ప్రజల నుండి వెలువెత్తుతున్నాయి సీతానగరం మూడు బొమ్మలు సెంటర్ మరియు రఘుదేవపురం దుకాణాల వద్ద ఇది సాధారణ దృశ్యంగా మారింది. కొందరు దుకాణం ముందు మరికొందరు ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లో గుంపులుగా చేరి మద్యం సేవిస్తున్నారు ఉదయం నుంచి మొదలయ్యే ఈ తంతు రాత్రి వరకు కొనసాగుతోంది, దీనివల్ల సాధారణ ప్రజలు మహిళలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై వెళ్లడానికి కూడా అసౌకర్యంగా ఉంటోంది , నిబంధనల ప్రకారం మద్యం దుకాణాల్లో కేవలం అమ్మకాలు మాత్రమే జరపాలి అక్కడే కూర్చుని తాగడానికి ప్రత్యేక అనుమతి లైసెన్స్ ఉండాలి, దానికోసం బార్ లు లేదా రెస్టారెంట్లకు వేర్వేరు నిబంధనలు ఉన్నాయి, కొందరు యాజమాన్యులు ఎక్కువ అమ్మకాలు జరపాలని ఉద్వేశంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తుంటే మరి కొందరు వినియోగదారులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి , ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులు మద్యం దుకాణాలపై దృష్టికి సారించాల్సిన అవసరం ఉంది, ఎక్సైజ్ శాఖ అధికారులు మరింత చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలిని మండల ప్రజలు కోరుతున్నారు,

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం.




**ఏలేశ్వరం, పెన్ పవర్,మే16:** స్థానిక దిబ్బలపాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆసుపత్రి సిబ్బంది జాతీయ డెంగ్యూ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రధాన వైద్యురాలు ఎం సౌభాగ్య సరోజ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను చెత్తాచెదారం లేకుండా, మురికి నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో త్రాగి విసిరి పారేసిన కొబ్బరి బొండాలు, టైర్లు, నీటి తొట్టెలు ఉంటే వెంటనే వాటి లో నీటిని తొలగించి నిర్మూలించాలన్నారు. దోమల పుట్టుకకు కారణమైన అన్ని అవకాశాలను తొలగించేందుకు పరిశుభ్రత ఒక్కటే మార్గం అన్నారు. బ్రీడింగ్ సోర్సెస్ ని గుర్తించి దోమలు అభివృద్ధి చెందకుండా చూడాలని, ప్రతి శుక్రవారం న డ్రై డే గా పాటించాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని అన్నారు. డెంగ్యూ సబ్ యూనిట్ ఆఫీసర్ ఆనంద్ మాట్లాడుతూ డెంగ్యూ అనేది వైరల్ ఫీవర్ అని, ఇది పిడిస్ అనే దోమ కాటు వల్ల వ్యాప్తిస్తుందని, ఈ దోమ పగటిపూట కుడుతుందని అన్నారు. అలాగే ఈ దోమ కాటు వలన ఒక్కొక్కసారి ప్లేట్లెట్స్ పడిపోయి రోగి ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, కాబట్టి దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి డెంగ్యూ నివారణ పై తీసుకోవలసిన జాగ్రత్తలు, దోమల నివారణకు తగు సూచనలు ఇస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి సిబ్బంది ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎస్.విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ వి. సూర్యకాంతం, ఫార్మసిస్ట్ కె .మణికుమార్,డీఈవో సాయి దర్శన్,ల్యాబ్ టెక్నీషియన్ జ్యోతి,ఏ.ఎన్. ఎం లు,ఆశ వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం


### మంత్రి నాదెండ్ల మనోహర్ కు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపిన తెలుగు యువత ప్రధాన కార్యదర్శి: బొక్కా ప్రసాద్

**కొత్తపేట,పెన్ పవర్ మే16:**సామాన్యులు ,నూతన దంపతులు నూతన రైస్ కార్డును పొందుటకు మ్యారేజ్ సర్టిఫికేట్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బంది పడుతున్నారనే విషయాన్నీ కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్'రేషన్ కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ లేనివారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ధృవ పత్రాలను స్వీకరించాలి' అనే అంశాన్ని వివిధ వార్తాపత్రికలకు తన అభిప్రాయాన్ని తెలియపరిచినారు,ఈ విషయాన్ని పై అధికారులు వరకు తీసుకెళ్లిన విషయం అందరికీ తెలిసినదే.రేషన్ కార్డు కొరకు వారు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలని ఇటీవల ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.వివిధ సోషల్ మీడియా మాధ్యమాలు ద్వారా పత్రిక విలేఖర్ల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. ఈ అభ్యర్థన పై స్పందిచిన ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కొత్తగా పెళ్లైన దంపతులు, లేదా ఇప్పటికే ఒకే కుటుంబంలో ఉంటూ వేరే కాపురం పెట్టిన వారు తమ కార్డులను విభజించుకోవాలనేవారి కోసం స్ప్లిట్టింగ్ అవకాశం కల్పిస్తున్నారు. అయితే ఇలాంటి సేవ పొందడం కోసం గతంలో వివాహ ధ్రువీకరణ పత్రం అడిగేవారు,దాని కోసం లబ్ధిదారులు కాళ్లు అరిగేలా తిరుగుతూ,కొంత ఆర్థికంగా కూడా నష్టపోయిన సందర్భాలు ఉన్నవి అయితే ఇప్పుడు మ్యారేజీ సర్టిఫికేట్ అవసరం లేదని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా నాదెండ్ల మనోహర్ ట్వీట్ చేశారు. ఈ విషయాన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడానికి కృషి చేసిన జర్నలిస్టులందరికి కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్,రేషన్ కార్డుకు లబ్దిదారులు దన్యవాదములు తెలిపారు.ఈ అభ్యర్ధన పై త్వరితగతిన స్పందించిన ప్రభుత్వానికి,అధికారులుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆగిపోయిన ఆయుష్మాన్ ఆరోగ్య సేవలు





**వై రామవరం, పెన్ పవర్, మే 16 :** ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ద్వారా ప్రజలకు అందే సేవలు ఉద్యోగుల సమ్మె కారణంగా 19 రోజులుగా నిలిచిపోయాయని స్థానికులు అంటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19 రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. గ్రామ గ్రామాన వైద్య సేవలు అందించాలానే ధ్యేయంతో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ వైద్య మందిర్ సేవలు సమ్మె కారణంగా నిలిచిపోవడంతో వైద్య సేవలు పొందే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో 75 మంది, ఏ ఎస్ ఆర్ జిల్లా పరిధిలో 297 మంది సమ్మెలో పాల్గొన్నట్లు తెలిసింది. సమ్మె మొదలైన నాటి నుండి నేటి వరకు సబ్ సెంటర్లు తెరుచు కోలేదని స్థానికులు అంటున్నారు.19 రోజులుగా సమ్మె చేస్తున్న అటు అధికారులు కానీ రాజకీయ నాయకులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవని సమ్మె చేస్తున్న ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు,రాజకీయ నాయకులు స్పందించి ఉద్యోగుల న్యాయపర మైన డిమాండ్లపై చర్చించి, సమ్మె విరమింప జేయుటకు ప్రయత్నించ గలరని, అదేవిధంగా గ్రామాలలో రోగులకు వైద్య సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుచున్నారు.

## ఫేక్ ఫేషియల్ అటెండెన్స్ తో సచివాలయం ఉద్యోగులు

ఆధారాలతో ఎంపీటీసీలు ఫిర్యాదు






**వై రామవరం, పెన్ పవర్,మే 16:** మండలంలో ఉన్న చాలామంది సచివాలయం ఉద్యోగులు ఫేక్ ఫేషియల్ అటెండెన్స్ తో ఉద్యోగాలు చేస్తున్నారని, ఎంపీటీసీ సభ్యులు గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు.

మండలంలో చాలా సచివాలయాలలో పలువురు సిబ్బంది ఫేక్ ఫేషియల్ అటెండెన్స్ తో విధులకు డుమ్మా కొట్టుచున్నారని, వీరిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో కే బాపన్న దొర స్పందిస్తూ శుక్రవారం నుండి ఉదయం 10 గంటలకు సచివాలయం నుండి ఫేషియల్ అటెండెన్స్ విధిగా పంపించాలన్నారు. సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కార్యదర్శులపై చర్యలు తప్పవని ఎంపీడీవో హెచ్చరించారు. మీరు చేసే తప్పులకు అధికారులమైన మేము మాటలు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సచివాలయంలో జనరల్ బాడీ మీటింగ్ లు ఎప్పుడు జరిగాయి, రికార్డులు ఏ విధంగా మెయింటెనెన్స్ చేస్తున్నారో తనిఖీ చేయడం జరుగుతుందని ఈవో ( పి ఆర్ అండ్ ఆర్డి ) శివకుమార్ అన్నారు. పంచాయతీ నిధులు ఏ విధంగా ఖర్చు చేసింది తనిఖీ చేయడం జరుగుతుందని, సచివాలయం సిబ్బంది రికార్డును కూడా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. సచివాలయాలలో సిబ్బంది పనిచేయాలి అనుకుంటే పనిచేయండి లేదంటే ఏదో ఒక సెలవు పై వెళ్లిపోవచ్చు అని శివకుమార్ హెచ్చరించారు.

## ఎల్లవరంలో డెంగ్యూ పై అవగాహన ర్యాలీ...



**అడ్డతీగల, పెన్ పవర్, మే 16:** అడ్డతీగల మండలం ఎల్లవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్. నాగ ప్రత్యూష ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ డే మే 16 నీ పురస్కరించుకుని ఎల్లవరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ప్రత్యూష గ్రామ ప్రజలకు కొన్ని సూచనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద మురికి నీటిని నిలవంచరాదని, నీటిని నిల్వచేసే డబ్బాలపై మూతలు పెట్టాలని, దోమలు పెరగకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, డెంగ్యూ, మలేరియా, బోదకాలు తదితర వ్యాధుల నుండి తమను తాము రక్షించుకోవాలని, ప్రతి ఒక్కరూ దోమతెరలను వినియోగించాలని డాక్టర్ ప్రత్యూష ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ .దేవి ప్రియాంక, పీహెచ్సీ విస్తీర్ణాధికారి శ్యాంబాబు, సబ్ యూనిట్ అధికారి అశోక్ మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి పీహెచ్సీ సిబ్బంది ఏఎన్ఎం లు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఇప్పటి నుంచే పక్కా ప్లాన్..

**విజయవాడ, మే 16, పెన్ పవర్: :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్షేత్రస్థాయిలో పరిస్థితి అవగతమయినట్లుంది. కిందిస్థాయిలో క్యాడర్ కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, జనంలోకి వెళ్లడానికి జంకుతున్నారన్న అభిప్రాయానికి వచ్చి ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతుంది. ఏడాది పాలన పూర్తయిన నాటి నుంచి ఇక జోరుగా హామీల అమలుకు కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు నిన్న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో తన మనసులో మాట చెప్పకనే చెప్పారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు. జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం వెళ్లినా ఈసారి కూడా పెద్ద సంఖ్యలో స్థానాలను కూటమి సాధించాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు.ఈ ఏడాది జూన్ పన్నెండో తేదీ నాటికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది పూర్తవుతుంది. ఆరోజున లక్షమందికిపైగా వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి తేదీలతో త్వరలో క్యాలెండర్ ను విడుదల చేయనున్నారు. ఏడాది పొడవునా ఏ ఏ హామీలు ఏ తేదీన అమలు చేయనున్నామో స్పష్టంగా ప్రజల ముందు ఉంచి వారికి ఖచ్చితమైన సమాచారం అందచేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. ఆరు నూరైనా ఆరోజు ఆ హామీని అమలు చేసేలా అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయనున్నారు. అందుకు అవసరమైన నిధులను కూడా రెడీ చేసుకునేందుకు అధికారులకు కొంత సమయం ఇవ్వాలని నిర్ణయించారు.మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. అయితే ఏ నెల నుంచి అమలు చేస్తారరన్నదానిపై ఇంకా స్పష్టత లేకున్నా త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జిల్లా స్థాయిలో ప్రవేశపెట్టాలని రెడీ అయిపోయినట్లే కనిపిస్తుంది. దీపం పథకం ఇచ్చే మూడు సిలిండర్లకు సంబంధించి ముందుగానే నగదును లబ్దిదారుల ఖాతాలోనే విడుదల చేయాలని నిర్ణయించారు. సిలిండర్ బుక్ చేసుకున్నారా? లేదా? అన్నది సంబంధం లేకుండా ముందుగానే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు. చాలా మందికి డబ్బులు పడటం లేదన్న ఫిర్యాదులు వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల



మహిళల ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా ఉండేలా ఇటు ఉచిత బస్సు పథకం, అటు దీపం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు.మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంతో పాటు ఓటు బ్యాంకు కూడా పటిష్టపర్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. పాక్ - భారత్ ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావడంతో మోదీ ప్రభుత్వం ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లే అవకాశముందని కూడా చంద్రబాబు అనుమానిస్తున్నారు. జమిలి ఎన్నికలు 2027 లేదా 2028 లో వచ్చినా ప్రజల్లో అసంతృప్తి లేకుండా అన్ని రకాలుగా గ్రౌండ్ ను చంద్రబాబు ప్రిపేర్ చేస్తున్నారు. ఈ సారి కూటమితోనే ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. అందుకు తగినట్లుగా ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటునట్లే కనపడుతుంది. ఇలా చంద్రబాబు జగన్ పాదయాత్ర చేసినా తన పథకాలతో జనాన్ని తన వైపునకు తిప్పుకునేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు నిర్ణయించి ఈ మేరకు ముందుకు వెళుతున్నారు.

# వైఎస్ రెడ్డి ఎవరో తెలుసా

**విజయవాడ, మే 16, పెన్ పవర్:**
ముంబైలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ గా పని చేస్తున్న వైఎస్ రెడ్డి అనే వ్యక్తిని ఈడీ అరెస్టు చేసింది. ముంబై, హైదరాబాద్ తో పాటు 12 చోట్ల సోదాలు నిర్వహించిన ఈ డి నగదు, నగలు స్వాధీనం చేసుకుంది. మొత్తం 9 కోట్లు ఐదు వందల నోట్లు దొరికాయి. 8 కోట్ల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇతర ఆభరణాలతో కలిపి మొత్తం 23 కోట్ల రూపాయల విలువచేసే నగలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ముంబైలో 41 భవనాలకు అక్రమ అనుమతులు ఇచ్చారని ఆరోపణలపై ఈడి కేసు నమోదు చేసింది. బిల్డర్స్ తో కుమ్మక్కై అనధికారికంగా అనుమతులు ఇచ్చినట్లు గుర్తించారు. అనధికార భవన అనుమతుల ద్వారా మనీ లాండరింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు జరిగినట్లు ఈడీ తేల్చిది. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (%ూమీూా%), 2002 కింద నమోదు చేశారు. ఈడీ హైదరాబాద్ మరియు ముంబైలోని వై.ఎస్. రెడ్డి నివాసాలు, కార్యాలయాలలో సోదాలు నిర్వహించి, అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సేకరించింది. ఈడీ అధికారులు గణనీయమైన మొత్తంలో నగదు, బంగారం, మరియు వజ్రాలను స్వాధీనం చేశారు. ఈ కేసులో ఇతర వ్యక్తులు లేదా సంస్థల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన గురించి సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. వాసాయి-విరార్ ప్రాంతంలో దశాబ్ద కాలంగా అవినీతికి పాల్పడుతున్నారు. మురుగునీటి శుద్ధి, డంపింగ్ కోసం ఉద్దేశించిన భూమిపై అక్రమంగా నలభై ఒక్క భవనాలు నిర్మించారు.

ఎప్పుడూ అమ్మకూడని లేదా నిర్మించకూడని భూమిగా దాన్ని నిర్దారించర్నా. అయితే సంవత్సరాలుగా, బిల్డర్లు నకిలీ అనుమతులను ఉపయోగించి ఈ ఫ్లాట్‌లను కొనుగోలుదారులకు విక్రయించారు. వాసాయి-విరార్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోలేదు. ఈ వైఎస్ రెడ్డి కీలకంగా ఉన్నారు. ఈ నిర్మాణాలను కూల్చివేయాలని బాంబే హైకోర్టు కూల్చివేతకు ఆదేశించింది. సుప్రీంకోర్టు దానిని సమర్థించింది.

# మన మిత్రలో మరిన్ని సేవలు

**విజయవాడ, మే 16, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి దూసుకుపోతుందని మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మరిన్ని పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భారీ పారిశ్రామిక సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులు ఆ దిశగానే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఈ మన మిత్ర యాప్ ద్వారా 317 సేవలు అందుతున్నాయి. దీన్ని మే చివరి నాటికి 400కు పెంచాలని అధికారులకు నారా లోకేష్ సూచించారు. ప్రస్తుతానికి ఈ యాప్‌లో రెవెన్యూ శాఖ పరంగా భూరికార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, జన్మ ధ్రువీకరణ పత్రం, పంట నష్టం అంచనా వివరాలు, భూ మార్పిడికి సంబంధించిన వివరాలు, ఐ పట్టా పాస్‌బుక్‌ల వివరాలు లభిస్తున్నాయిగ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల వివరాలు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కోసం దరఖాస్తు, నీటి సరఫరాల, పారిశుద్ధ్యానికి సంబంధించిన ఫిర్యాదులు, గ్రామస్థాయిలో వివిధ పన్నుల చెల్లింపు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తుల, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లబిస్తాయి. పట్టణ ప్రాంతాల్లో ఆస్తిపన్ను చెల్లింపు, నీటి సరఫరా, మురుగు నీటి




నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు, వ్యాపార లైసెన్స్ కోసం దరఖాస్తు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లభిస్తాయి. విద్యాసంస్థల గురించి సమాచారం, ఉద్యోగాల నోటిఫికేషన్ల సమాచారం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల వివరాలు, ఉన్నత విద్యకు సంబంధించిన సమాచారం, ప్రభుత్వ పాఠశాలలలు, కళాశాలల వివరాలు ఈ మన మిత్ర వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వివరాలు, వైద్య శిబిరాల సమాచారం, టీకాల కార్యక్రమాల వివరాలు, ఆరోగ్య పథకాల గురించి సమాచారం, రక్త నిధి కేంద్రాల వివరాలు లభిస్తాయి. ఆర్టీసీ బస్సుల సమయం, టికెట్ బుకింగ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సమాచారం, వాహన పన్ను చెల్లింపుల వివరాలు లభిస్తాయి.
వీటితోపాటు పోలీస్ శాఖ ఫిర్యాదులు, విపత్తు నిర్వహణకు సంబంధించిన సమాచారం, సామాజిక సంక్షేమ పథకాల గురించి సమాచారం, వ్యవసాయ శాఖకు సంబంధించిన మసాచారం, విద్యుత్ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు, చెల్లింపుల వివరాలు ఈ వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి.

# మాటల్లో సరే... చేతలేవి...

**నెల్లూరు, మే 16, పెన్ పవర్:**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఈసారైనా నాయకులకు గుర్తింపు, గౌరవం ఇస్తారా? అదే ఇప్పుడు పార్టీలో చర్చ జరుగుతుంది. గత ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు జగన్ నాయకులకు ప్రజల్లో గౌరవం లేకుండా చేసిపారేశారు. వాలంటీర్లను తెచ్చి పెట్టి ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా నిలబెట్టారు. ఏ పని కావాలన్నా వాలంటీర్లే ఉండటంతో ఎమ్మెల్యేలతో పని లేకుండా పోయింది. తానే తాడేపల్లి ప్యాలెస్ నుంచి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తుండటంతో ప్రజలకు, నేతలకు మధ్య కనెక్షన్ కట్ అయింది. జగన్ తనను చూసి జనం ఓటేయాలన్న అత్యాశతో ఎమ్మెల్యేలను గత ఐదేళ్ల పాటు నొక్కి పెట్టారు. అదే ఆయన ఓటమికి కారణమయింది.మొన్నటి ఎన్నికల్లో జనం వద్దకు వెళ్లి తమకు ఓట్లు వేయాలని అడిగేందుకు కూడా ఎమ్మెల్యేలకు అవకాశం లేకుండా పోయింది. జగన్ ను చూసి ఓటేయాలని అనుకున్నప్పటికీ అంతకు మించి చంద్రబాబు ఎన్నికల హామీలు ఇవ్వడంతో జనం అటువైపు చూశారు. అయినా నలభై శాతం ఓటు బ్యాంకు వైసీపీకి వచ్చింది. ఇదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు తమ సొంత బలంతో ఒక్క చోట కూడా గెలవలేకపోయారు. ఎమ్మెల్యేల ప్రమేయం ఉండి ఉన్నా, కార్యకర్తలతో సంబంధాలు న్నా ఇంత పార్టీకి డ్యామేజీ జరిగి ఉండేది కాదన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. జగన్ ఓటమి పాలయిన తర్వాత కూడా తన పద్ధతిని మార్చుకోలేకపోతున్నారంటున్నారు.అధికారంలో లేకపోయినా వైసీపీ స్థానిక నాయకత్వానికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థులను ముందుగానే ఎంపిక చేసి జనంలోకి పంపితే బాగుంటుందన్న సూచనలు వెలువడుతున్నాయి. అలా జరగకుండా తాను పాదయాత్రతో మళ్లీ వైసీపీని అధికారంలోకి తేవాలని భావిస్తే మాత్రం మరోసారి భంగపాటు తప్పదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జుల నియామకానికి కూడా జగన్ ఆసక్తి చూపడం లేదంటే ఆయన ఇంకా తన ఫొటోను నమ్ముకుని ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లుంది. అదే జరిగితే ఈసారి ఎన్నికల్లోనూ అరకొర సీట్లు వస్తాయని చెబుతున్నారు. జగన్ తాను మారారని చెబుతున్నప్పటికీ చేతల్లో మాత్రం కనిపించడం లేదన్నది వైసీపీ నేతల నుంచి వినిపిస్తున్న టాక్. మరి జగన్ ఇకనైనా మారి నాయకులకు గౌరవం కల్పిస్తేనే అధికారం అందుకునే అవకాశాలుంటయంటున్నారు.

# కేంద్ర సంస్థల పనులు ఎప్పుడు...

## 41 సంస్థలు....300 ఎకరాలు

**గుంటూరు, మే 16, పెన్ పవర్:** రాజధాని అమరావతిలో కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. అమరావతి రాజధాని ప్రాంతంలో నలభై ఒక్క సంస్థలకు 300 ఎకరాలు పైగా కేటాయించినా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అమరావతి రాజధాని పనులను పక్కన పెట్టడంతో కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు ముందుకు రాలేదు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది గడుస్తున్నా, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి రాజధాని పనులకు శంకుస్థాపనచేసినప్పటికీ ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వ సంస్థలు వాటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై మరోసారి లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. నేరుగా ఆ యా సంస్థలకు లేఖ రాయాలని భావిస్తుంది.ప్రధాని నరేంద్ర మోదీకి కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని భావిస్తుంది. సత్వరమే కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణం పనులు ప్రారంభించకపోతే తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళ్లే అవకాశముందని కూడా రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇక్కడ నిర్మాణాలు ప్రారంభించాలంటే వాటికి పరిపాలన సంబంధమైన అనుమతులు ఇవ్వాలి. నిధులు కూడా కేటాయించాలి. అందుకే జాప్యం జరుగుతుందని కూడా కొందరు సమాచారం అందిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలోని కూటమి పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులతో పాటు కేంద్ర మంత్రులు కూడా ఆయాకేంద్ర ప్రభుత్వ సంస్థలకు వెళ్లి పనుల పురోగతిని గురించి ప్రశ్నిస్తున్నారని తెలిసింది.రాజధాని అమరావతిలోని తుళ్లూరు, రాయపూడి తదితర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలకు ప్రభుత్వం స్థలాలను కేటాయించింది.కొన్ని స్థ నిర్మాణాలు నిలిచిపోయినవి కూడా ఉన్నాయి. రాయపూడి పరిధిలోని జువలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థకు కేటాయించిన రెండు ఎకరాలు స్థలం, ప్రహరీ గోడల వరకే పరిమితమైంది. ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ కార్యాలయం భవన నిర్మాణ పనులు కూడా అరకొరగా సాగుతున్నాయి. రాజధాని ప్రాంతంలో మొత్తం 114 ప్రయివేటు, ప్రభుత్వ సంస్థలకు ప్రభుత్వం 1,277 ఎకరాలను కేటాయించింది. అందులో 41 కేంద్ర ప్రభుత్వ సంస్థలు, శాఖలు, కార్యాలయాలకు 300 ఎకరాలు కేటాయించింది. స్థలాలు కేటాయించి తొమ్మిదేళ్లు పైగానే అయినా ఇంత వరకూపనులు ప్రారంభించకపోవడంపై విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అమరావతి నిర్మాణాలతో పాటు వీటి పనులను కూడా వీలయినంత త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ప్రజలుకోరుతున్నారు. రిజర్వ్ బ్యాంక్, సిఏజి, సిబిఐ, నేవీ, ఆర్మీ, పోస్టల్ , ప్రభుత్వ బ్యాంకులు, ఎల్ఐసి, ఆయిల్ సంస్థలు, హడ్కో, ఫ్యాషన్ టెక్నాలజీ, కేంద్రీయ విద్యాలయాలు, పలు సాంకేతిక సంస్థలకు స్థలాలు కేటాయించినా నిర్మాణాలు చేపట్టకపోవడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి

# జీరో గోల్డ్ బిజినెస్ తో నయా దందా

**విజయవాడ, మే 16, పెన్ పవర్: :** జీఎస్టీ పన్నులు లేవు, తరుగు ఉండదు.. కారుచౌకగా ఆభరణాలు అని ప్రచారం చేస్తే ఎవరైనా ఎగబడకుండా ఉంటారా%ొ% సరిగ్గా ఈ బలహీనత మీదే విజయవాడలో జీరో బిజినెస్ గోల్డ్ దందా నడుస్తోంది. తక్కువ ధరకు బంగారం వస్తుందనే ఆశపడితే అసలు బంగారానికే ఎసరు పెడుతున్నారు. బెజవాడలో బంగారం కొనే ముందు ఒకటి పదిసార్లు ఆలోచించి కొనాల్సిన పరిస్థితులు ఉన్నాయి. జీఎస్టీ లేకుండా తరుగు తక్కువకు బంగారం తక్కువ ధరకు లభిస్తుందని కక్కుర్తి పడితే నిలువునా ముంచేస్తారు. విజయవాడ కేంద్రంగా జరుగుతున్న ఈ మోసాలపై ప్రభుత్వ యంత్రాంగాలు కూడా దృష్టి పెట్టడం లేదు.బంగారం అమ్మకాల్లో వ్యాపారులు రకరకాల లెక్కలు చెప్పి ఆభరణాలకు ధరలు నిర్ణయిస్తుంటాయి. వీటి హేతుబద్దత గురించి సరైన నిర్వచనాలు మాత్రం ఉండవు.బడా షోరూమ్‌లలో ఆభరణాలను కొనుగోలు చేస్తే తరుగు, మజూరీ, జీఎస్టీ పేరుతో కొంత అదనంగా చెల్లించాల్సి వస్తోంది. ఈ క్రమంలో విజయవాడ హోల్ సేల్ మార్కెట్‌లలో కొత్త దందా నడుస్తోంది.బంగారు ఆభరణాల విక్రయాల్లో విజయవాడ గవర్నర్‌పేట మార్కెట్‌కు తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు ఉంది. జైహింద్ మార్కెట్‌లో ఉండే బంగారు దుకాణాల్లో గుట్టలుగుట్టలుగా ఆభరణాలను విక్రయిస్తుంటారు.షోరూమ్‌లలో ఉండే డిజైన్ల కంటే వందల సంఖ్యలో ఎక్కువగా ఆభరణాలు ఇక్కడ లభిస్తాయి. దీంతో పెళ్లిళ్లు, శుభకార్యాలతో పాటు ఆభరణాలపై పెట్టుబడి పెట్టే వారు హోల్‌సేల్ బంగారు ఆభరణాల దుకాణాల్లో నగలను కొనుగోలు చేస్తుంటారు. ఈ దుకాణాల్లో నిత్యం కోట్లలో టర్నోవర్ జరుగుతుంది.విజయవాడలో బంగారం కొనేటపుడు కాస్త ముందు వెనుక ఆలోచించి కోవాలి. కార్పొరేట్ షోరూమ్‌ల మాదిరి తాము పన్నులు వసూలు చేయమని స్థానిక వ్యాపారులు ప్రచారం చేసుకోవడంతో ఈ దుకాణాల్లో కొనుగోళ్లు భారీగా జరుగుతుంటాయి.విజయవాడకు చెందిన ఓ మహిళ ఇటీవల జైహింద్ కాంప్లెక్స్ హోల్‌సేల్ ఆభరణాల దుకాణంలో సుమారు రూ.5లక్షల ఖరీదు చేసే ఆభరణాన్ని కొనుగోలు చేశారు. కొద్ది రోజుల తర్వాత ఆ ఆభరణంపై రుణం తీసుకునేందుకు బ్యాంకును సంప్రదించడంతో దాని విలువ మూడు లక్షలకు మించదని తేల్చడంతో షాక్‌కు గురయ్యారు. దీంతో దుకాణదారుడిని ప్రశ్నిస్తే కొనుగోలు చేసిన ఆభరణంలో రాళ్ల బరువు మినహాయిస్తే బంగారం బరువు అంతే ఉంటుందని నింపాదిగా చెప్పారు.52 గ్రాముల బరువు ఉన్న ఆభరణానికి రూ.4.94లక్షల ధరగా నిర్ణయించి, బేరసారాల తర్వాత మహిళకు రూ.4.70 లక్షలకు విక్రయించారు. ఆభరణాన్ని విక్రయించే సమయంలో 52.5 గ్రాముల బరువుకు రూ.9వేల చొప్పున ధర వసూలు చేశారు. బ్యాంకులో ఆభరణం విలువను లెక్కించే సమయంలో ఆభరణంలో దాదాపు 13 గ్రాములు రాళ్ల బరువు ఉన్నట్టు అప్రైజర్ తేల్చాడు. బంగారు ఆభరణంలో ఉన్న 9 పెద్ద పూసలు ఒక్కోటి 0.750 మిల్లీ గ్రాములు, మిగిలిన రాళ్లు కలిపి 12 నుంచి 13 గ్రాముల బరువు ఉంటాయని ఆభరణం అసలు బరువు 38 గ్రాముల్లోపు ఉంటుందని లెక్కించాడు.ఈ వ్యవహారంలో 13 గ్రాముల రాళ్ల బరువుకు కూడా రూ.9వేల చొప్పున బంగారం ధరను వసూలు చేసిన దుకాణదారుడు వారికి జీఎస్టీ రూపంలో లబ్ది కలిగించినట్టు నమ్మించాడు. తాను తరుగు రెండు శాతం లోపు మాత్రమే తీసుకున్నామని చెప్పాడు. కొనుగోలు చేసిన ఆభరణం అసలు బరువు లెక్క మాత్రం చెప్పలేదు. బ్యాంకు లెక్కలో 38గ్రాములు మాత్రమే బరువు తేలడంతో హోల్‌సేల్ లెక్క తేల్చాలని బాధితులు దుకాణం యజమానిని ప్రశ్నించారుబంగారు ఆభరణాల తయారీలో తరుగు 18శాతం వరకు ఉంటుందని, మేకింగ్ ఛార్జీలు, డిజైనింగ్ ఛార్జీలు, జీఎస్టీతో పాటు రాళ్ల బరువు క్యారెట్‌లలో లెక్కించినా తాము హోల్‌సేల్‌గా విక్రయించిన ధర కంటే ఎక్కువే అవుతుందని నమ్మించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆభరణాల్లో రాళ్ల బరువును విడిగా లెక్కిస్తారని సాధారణ రంగురాళ్లకు బంగారంతో సమానంగా ధర వసూలు చేయరని ప్రముఖ దుకాణాలు స్పష్టత ఇచ్చాయి. ఈ క్రమంలో అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు నిరాకరించడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.రాళ్ల బరువుతో కలిపి ఆభరణం విలువను లెక్కించడం, హోల్‌సేల్ పేరుతో ఆభరణంలో బంగారం బరువును లెక్కలో చూపకుండా రాళ్ల బరువుతో కలిపి మొత్తం బరువును లెక్కించడంపై పోలీసులు దుకాణదారుడిని ప్రశ్నించడంతో దుకాణదారుడు వివాదాన్ని ముగిస్తామని దారికొచ్చారు. కొనుగోలు చేసిన సొమ్మును వాపసు చేస్తామని చెప్పడంతో వివాదం ముగిసింది.బంగారు ఆభరణాల కొనుగోలులో ధరల విషయంలో నాలుగైదు చోట్ల విచారించడంతో పాటు ధరను లెక్కించే సమయంలో ఆభరణాల్లో రాళ్ల బరువును విడిగా తెలుసుకోక పోతే నిండా మునుగుతారు. నిత్యం కోట్లాది రుపాయలు లావాదేవీలు జరిగే చోట జీఎస్టీలు, బిల్లులు లేకుండా ఆభరణాల విక్రయాలు యథేచ్ఛగా జరగడం సందేహాలకు తావిస్తోంది.లీగల్ మెట్రాలజీ, కమర్షియల్ టాక్సెస్ వంటి ప్రభుత్వ శాఖలకు తెలిసే నగరంలో ఈ జీరో బిజినెస్ గోల్డ్ దందా సాగుతుందనే అనుమానాలు ఉన్నాయి. ఎప్పుడైనా బాధితులు మోసాలను గుర్తించినపుడు వారి డబ్బు వెనక్కి ఇచ్చేసి గుట్టుగా సెటిల్ చేసుకుంటున్నారు.సాధారణ రంగు రాళ్లకు బంగారంతో సమానంగా ధర వసూలు చేయడం, అదే ఆభరణం బరువుగా నిర్ధారిస్తూ వాటికి సర్టిఫికెట్లను సైతం జారీ చేస్తుండటంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఆ రెండు జట్లకు ఫుల్ హ్యాపీ.. ఐపీఎల్ ఆడేందుకు వెస్టిండీస్ ప్లేయర్లకు లైన్ క్లియర్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఉద్రిక్తల పరిస్థితుల మధ్య ఐపీఎల్ 2025కి గ్యాప్ రావడంతో షెడ్యూల్ జూన్ 3 వరకు పొడిగించాల్సి వచ్చింది. దీంతో ఫారెన్ ప్లేయర్ల విషయంలో గందరగోళం ఏర్పడింది. విదేశీ ప్లేయర్లు ఐపీఎల్ లో ఆడతారా లేదా అనే విషయంలో అనుమానాలు నెలకొన్నాయి. అయితే క్రికెట్ వెస్టిండీస్ మాత్రం తమ ప్లేయర్లను ఐపీఎల్ ఆడుకోవడానికి పర్మిషన్ ఇచ్చి గుడ్ న్యూస్ చెప్పింది. షెడ్యూల్ ప్రకారం వెస్టిండీస్ ఈ నెల 21 నుంచి ఐర్లాండ్ తో మూడు వన్డేల సిరీస్.. మే 29 నుంచి ఇంగ్లాండ్ తో మూడు వన్డే సిరీస్ ఆడనుంది. వెస్టిండీస్ ఆడబోయే ఈ సిరీస్ లకు ఐపీఎల్ షెడ్యూల్ క్లాష్ అవుతుంది. మిగిలిన ఐపీఎల్ మ్యాచ్ లకు వెస్టిండీస్ ప్లేయర్లు ఆడాలని రిక్వెస్ట్ చేయగా.. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయం గుజరాత్ టైటాన్స్ (GT), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) వంటి జట్లకు కలిసి వస్తుంది. ప్రస్తుతం వెస్టిండీస్ వన్డే స్క్వాడ్ లో షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్, షామర్ జోసెఫ్ మాత్రమే ఉన్నారు. లక్నో సూపర్ జయింట్స్ షామర్ జోసెఫ్ ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ విండీస్ పేసర్ మిగిలిన ఐపీఎల్ మ్యాచ్ లకు దూరమైనా లక్నో పెద్దగా నష్టపోయేదేమీ ఏమీ ఉండదు. రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్ ఆ ఆయా జట్లకు కీలక ప్లేయర్లు. గుజరాత్ టైటాన్స్ తరపున రూథర్‌ఫోర్డ్ ఈ సీజన్ లో కీలక ఇన్నింగ్స్ లు ఆడాడు. 11 మ్యాచ్ ల్లో 159 స్ట్రైక్ రేట్‌తో 299 పరుగులు చేసి మిడిల్ ఆర్డర్ లో గుజరాత్ కు విలువైన పరుగులు చేశాడు. రూథర్ ఫోర్డ్ ఆల్ రౌండర్ అయినప్పటికీ, జట్టు అతన్ని ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఎక్కువగా ఉపయోగించుకుంది. ఇక షెపర్డ్ విషయానికి ద

రాయల్ ఛాలెంజర్స్ తరపున లోయర్ ఆర్డర్ లో తన పవర్ హిట్టింగ్ తో మ్యాచ్ విన్నర్ గా మారాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి ఐపీఎల్ లోనే సెకండ్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ నమోదు చేశాడు.

ఐపీఎల్ 2025లో మొత్తం ఎనిమిది మంది వెస్టిండీస్ ఆటగాళ్లు ఉన్నారు. రూథర్‌ఫోర్డ్, షెపర్డ్, ఆండ్రీ రస్సెల్, సునీల్ నరైన్, రోవ్‌మన్ పావెల్, నికోలస్ పూరన్, షమర్ జోసెఫ్, షిమ్రాన్ హెట్‌మైర్ ఆడుతున్నారు. వీరిలో రూథర్‌ఫోర్డ్, షెపర్డ్, జోసెఫ్ మాత్రమే వన్డే జట్టులో స్థానం దక్కించుకున్నారు. వెస్టిండీస్ వన్డే జట్టులో జాన్ కాంప్‌బెల్ ను రూథర్‌ఫోర్డ్ స్థానంలో..జెడియా బ్లేడ్స్‌ను షెపర్డ్ స్థానంలో ఎంపిక చేశారు. ఐపీఎల్ రీ షెడ్యూల్ సోమవారం (మే 13) ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తమ తొలి మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ తలపడనుంది. శనివారం (మే 17) బెంగళూరు లోని చిన్న స్వామీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. మే 29 నుంచి ప్లే ఆఫ్స్ మ్యాచ్ లు.. జూన్ 3 న ఫైనల్ జరగనుంది.

## ఢిల్లీకి భారీ ఊరట.. యార్కర్ల వీరుడికి బంగ్లాదేశ్ బోర్డు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో మిగిలిన మ్యాచ్ ల కోసం బంగ్లాదేశ్ స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రహమాన్ జట్టులో చేరతాడా లేదా అనే విషయంలో సస్పెన్స్ వీడింది. అతను ఐపీఎల్ లోని మిగిలిన మ్యాచ్ లు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తరపున ఆడనున్నాడు. జాతీయ జట్టు తరపున మ్యాచ్ లు ఉన్నప్పటికీ అతనికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఐపీఎల్ ఆడుకోమని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శుక్రవారం (మే 16) ఈ బంగ్లా పేసర్ కు నో అబ్జక్షన్ సర్టిఫికేట్ ఇచ్చింది. దీంతో ఢిల్లీ త్వరలోనే ముస్తాఫిజుర్ ఢిల్లీ జట్టులో చేరతాడు. వస్తున్న రిపోర్ట్స్ ప్రకారం ఆదివారం (మే 18) ఈ బంగ్లా ఫాస్ట్ బౌలర్ ఢిల్లీ జట్టులో చేరనున్నట్టు సమాచారం. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బంగ్లాదేశ్ మధ్య రెండు మ్యాచ్ ల టీ20 సిరీస్ జరగనుంది. ఈ షెడ్యూల్ లో భాగంగా తొలి మ్యాచ్ శనివారం (మే 17) షార్జా క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఈ సిరీస్ కోసం స్క్వాడ్ లో ఎంపికైన ముస్తాఫిజుర్.. ఐపీఎల్ ఆడడనే వార్తలు వచ్చాయి. మ్యాచ్ కోసం అతను యూఏఈ కి వెళ్ళాడట. అయితే ఇంతలో బంగ్లా బోర్డు ముస్తాఫిజుర్ కు ఐపీఎల్ ఆడేందుకు అనుమతిని ఇవ్వడంతో యూఏఈ నుంచి ఇండియాకు రానున్నాడు. నలుగురు ఫారెన్ ప్లేయర్స్ ఢిల్లీ జట్టును వదిలి వెళ్లడంతో ఢీలా పడిన క్యాపిటల్స్ కు ఇది ఊరట కలిగించే విషయం. ఐపీఎల్ 2025రీ స్టార్ట్ కు ముందు ఆస్ట్రేలియా ఓపెనర్ జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ దూరమయ్యాడు. అతని స్థానంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ ఒప్పందం కుదుర్చుకుంది. రూ. 6 కోట్లకు ముస్తాఫిజుర్ ఢిల్లీ జట్టులో చేరనున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.2 కోట్లతో ఆక్షన్ లోకి వచ్చినా ముస్తాఫిజుర్ అన్ సోల్డ్ గానే మిగిలిపోయాడు. బంగ్లాదేశ్ తరపున ముస్తాఫిజుర్ 106 టీ20ల్లో 132 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ ఆడిన 11 మ్యాచ్ ల్లో 13 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంది.

## థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్-500 టోర్నీలో ఇండియా షట్లర్లకు నిరాశే



**హైదరాబాద్ పెన్ పవర్:** థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్%-%500 టోర్నీలో ఇండియా షట్లర్ల పోరాటం ముగిసింది. గురువారం జరిగిన విమెన్స్ సింగిల్స్‌లో ఉన్నతి హుడా 14%-21, 11-%21తో పోర్న్‌పావీ చోచువాంగ్ (థాయ్‌లాండ్) చేతిలో, మల్విక బన్సోద్ 12%-21, 16-%21తో రట్చనోక్ ఇంతనాన్ (థాయ్‌లాండ్) చేతిలో, ఆకర్షి కశ్యప్ 9%-21, 14-%21తో సుపనిదా కటెతోంగ్ (థాయ్‌లాండ్) చేతిలో కంగుతిన్నారు.ఙమెన్స్ సింగిల్స్‌లో తరుణ్ మానేపల్లి 14%-21, 16-%21తో అండెర్స్ అంటోన్‌సెన్ (డెన్మార్క్) చేతిలో పరాజయం చవిచూశాడు. విమెన్స్ డబుల్స్‌లో ట్రిసా%-%గాయత్రి గోపీచంద్ 20%-22, 14-%21తో రుయ్ హిరోకమి%-%సయకా హొబరా (జపాన్) చేతిలో ఓడారు.

## దారి తప్పి అడవిలో చిక్కుకున్న కమల్-శ్రుతి హాసన్!

### క్వీన్ ఇన్ గ్రీన్: యుక్తి థరేజా స్టైల్స్ ది స్పాట్‌లైట్





విశ్వనటుడు కమల్ హాసన్, శింబు, త్రిష ప్రధాన పాత్రల్లో మణిరత్నం 'థగ్ లైఫ్' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి జూన్ లో చిత్రాన్ని రిలీజ్ చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని దశాబ్దాల తర్వాత కమల్-మణిసార్ కాంబినేషన్ లో రిలీజ్ అవుతున్న చిత్రం కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతోనూ మంచి బజ్ క్రియేట్ అయింది. చిత్రీకరణలో భాగంగా అటవీ ప్రాంతం లోనూ చాలా సన్నివేశాలు చిత్రీకరించారు. చీమలు దూరని చిట్టడివి..కాకులు దూరని కారడివిలో కొన్ని కీలకమై ఎపిసోడ్స్ షూట్ చేసారు. అయితే ఈ సమయంలో కమల్ హాసన్, శ్రుతి హాసన్ అడవిలో దారి తప్పినట్లు తాజాగా వెల్లడించారు. దారి తప్పి దాదాపు 30 మైళ్లు నడుచుకుని వెళ్లిపోయినట్లు తెలిపారు.అంత దూరం నడిచిన తర్వాత ఓ గొర్రెల కాపరి కనిపించడంతో అడవి నుంచి బయటకు ఎలా వెళ్లాలో తెలుసుకుని..అతడి సహాయంతో బయట పడినట్లు తెలిపారు. ఇంత వరకూ ఈ విషయాన్ని కమల్ ఎక్కడా రివీల్ చేయలేదు. సాధారణంగా ఇలాంటి విషయాలు సోషల్ మీడియాలో తిరిగి ఇంటికొచ్చాక షేర్ చేసు కుంటారు. కానీ కమల్ మాత్రం గోప్యంగా ఉంచారు. రిలీజ్ సమయం దగ్గర పడటంతో విషయాన్ని చెప్పి తగ్ లైఫ్ అటెన్షన్ డ్రా చేసారు.ప్రస్తుతం కమల్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. అప్పుడప్పుడు నటీనటులకు ఈరకమైన అనుభవాలు సహజం. దట్టమైన అటవిలో షూటింగ్ అంటే కొంత రిస్క్ తో కూడకున్నదే. సెట్స్ వేసి చేసే వెసులు బాటు ఉన్నా రియలిస్టిక్ ఎక్స్ పీరియన్స్ కోసం ఒరిజినల్ లోకేష్ పై ఆసక్తి చూపిస్తారు. అందులో మణిరత్నం స్పెషలిస్ట్. ఆయన సినిమాలన్నీ ఒరిజినల్ లొకేషన్స్ లోనే ఉంటాయి. సెట్లు వేయడం అన్నది చాలా అరుదు.

### వామికా గబ్బి ఎల్లో లుక్ వైరల్‌గా మారింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com